


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 18 అక్టోబర్ 2024 16 పేజీలు




# ఎమ్మెల్సీ బరిలో పోల్సాని..

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పోల్సాని సుగుణాకర్ రావు పేరు వినగానే ఒక న్యాయవాది... బీజేపీ జాతీయ నాయకుడు.. రైతుల పక్షపాతి... కొండగట్టు, వేములవాడ దేవాలయాల అభివృద్ధికి పోరాటం చేసిన వ్యక్తిగా...నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండే నాయకునిగా గుర్తుకు వస్తారు. అలాంటి నాయకుడు త్వరలో జరగబోయే ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.





- రైతుల హక్కులకై పోరాటం
- దేవాలయాల అభివృద్ధికై ఉద్యమం
- బీజేపీ టికెట్ పై పోటీకి సిద్ధం
- మండలిలో ప్రశ్నించే ప్రజా గొంతుక నవుతా..
- నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
- పి.సుగుణాకర్ రావు

2లో..

మద్యం దుకాణంలో

## నిబంధనలకు తూట్లు

- అడ్డగోలుగా నిర్వహిస్తున్న యజమానులు
- 10 నుంచి 20 టేబుళ్లు వేసి మరీ విక్రయాలు
- లైసెన్స్ లేకుండానే ఆహార పదార్థాల అమ్మకాలు
- తాగు నీరు, టాయిలెట్స్ సదుపాయాలు కరువు
- ఎక్సైజ్, పోలీసు శాఖ తనిఖీలు లేక ఇష్టారాజ్యం

సూర్య-మానకొండూర్ 2లో..






నేత్రపర్వంగా సాగిన 2లో..

## వెంకటేశ్వర స్వామి రథోత్సవం

సూర్య రాజన్న సిరిసిల్ల

- స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





కరీంనగర్ రీజియన్ ఆర్టీసీ

## బతుకమ్మ, దసరా ఆదాయం 31.50 కోట్లు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా ఆర్టీసీలో జరిపిన ఆపరేషన్స్‌లో కరీంనగర్ రీజియన్‌కు 31.50 కోట్ల ఆదాయం (మిగతా 2లో)



జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను

## సరెండర్ చేసిన కలెక్టర్

సూర్య జగిత్యాల

జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను కలెక్టర్ సత్య ప్రసాద్ తెలంగాణ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ (మిగతా 2లో)



# ఎమ్మెల్సీ బరిలో పోల్సాని..



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ప్రముఖ న్యాయవాది,రాజకీయ, సామాజిక, విశ్లేషకులు బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు పోటీ పడుతున్నారు. గతఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేసిన అనుభవంతో తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకునేందుకు సుగుణాకర్ రావు ప్రజా క్షేత్రంలోకి వెళ్తున్నారు వేములవాడ, కొండగట్టు ఆలయ అభివృద్ధి, పరిరక్షణకోసం చేసిన ఉద్యమాలు చేస్తూ అందరిలో మమేకమై వాటి సాధనకు కృషి చేశారు.రైతు సమస్యలపై పోరాటం చేసి వారి హక్కులకై గళమెత్తారు. ఎప్పుడూ రైతుల ఎదుగుదలను ఆకాంక్షిస్తూ వ్యవసాయంలో కొత్త కొత్త వంగడాలను, ఆధునిక వ్యవసాయ పద్ధతులను కిసాన్ మేళ ద్వారా వారికి పరిచయం చేస్తున్నారు.అలా రైతుల పక్షపాతిగా వుంటూ పార్టీలో కిసాన్ మోర్చలో కీలకంగా మారారు.ఈసారి బీజేపీ టిక్కెట్ తనకే వస్తుందని, ఈ సారి గెలుపు తథ్యం అని నాయకులు, కార్యకర్తలకు మనో ధైర్యాన్ని ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. నాయకులు, కార్యకర్తలు ఇస్తున్న భరోసాతో ఎమ్మెల్సీగా పోటీలో ఉంటున్నట్లు బీజేపీ సీనియర్ నేత పోల్సాని సుగుణాకర్ రావు ప్రకటించారు. పార్టీలో సీనియర్ నేతగా...



జాతీయ స్థాయిలో పార్టీ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండటంతో ఈసారి టికెట్ ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకంతో ఉన్నారు.ఈసారీ గెలుపు తథ్యమని పేర్కొన్నారు. బీజేపీ,మోడీ చేస్తున్న కార్యక్రమాలు, అభివృద్ధి పనులు తనను గెలిపిస్తాయనే ధీమాతో అన్నారు .నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపై అవగాహన కలిగి వుండటం,వాటికై అందరితో కలిసి పనిచేయడం వల్ల వారి మద్దతు ఉంటుందని భరోసాగా ఉన్నారు.

### మండలిలో ప్రశ్నించే ప్రజా గొంతుక నవుతా..
### నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



**- పి.సుగుణాకర్ రావు**

పట్టభద్రుల తరుపున శాసన మండలిలో అడుగు పెట్టి నిరుద్యోగులు,విద్యార్థులు,ఉద్యోగుల సమస్యలపై మండలిలో ప్రశ్నించే ప్రజా గొంతుక నవుతా...ప్రజా ఉద్యమంలో పాల్గొన్న అనుభవంతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.. రైతులకు,యువతకు,పార్టీలో ఇన్ని సంవత్సరాలు చేసిన సేవకు వారు నాకు ఈ ఎన్నికల్లో పట్టంకట్టి మండలిలో అడుగు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.బీజేపీ పార్టీ మద్దతు పూర్తిగా ఉంది... ఈ సారి టికెట్ ఖచ్చితంగా వస్తుందన్న నమ్మకంతో ఉన్నాను.పార్టీ మద్దతుతో ఎన్నికల్లో నిలిచి...గెలుస్తాననే నమ్మకం ఉంది.గెలిచాక అన్ని వర్గాల ప్రజల సమస్యలపై శాసన మండలిలో నా గొంతును వినిపిస్తాను.










# మద్యం దుకాణంలో నిబంధనలకు తూట్లు

**సూర్య-మానకొండూర్**

మద్యం షాపులో సరుకు కొని, తాగేసి వెళ్లిపోయేందుకు ఉన్న పర్మిట్ రూమ్‌లతో పరేషానొచ్చిపడింది. పరిమితికి మించిన విస్తీర్ణంలో రూంలు, లోపల విచ్చలవిడిగా టేబుళ్లు, అనుమతి లేని తినుబండారాల విక్రయాలు, బయట జాతరను తలపించేలా రోడ్ల మీద మందుబాబులు వారి వాహనాల పార్కింగ్ అంతా నిబంధనల ఉల్లంఘనే, వైన్స్ షాపులో మద్యం కొనుకున్న వ్యక్తి పక్కనే ఉండే పర్మిట్ రూమ్‌లో ఇలా తాగి అలా వెళ్లిపోవాలి. కేవలం వంద చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉండే పర్మిట్ రూమ్ ఉండాలి. అక్కడ కేవలం ఒక్కటే టేబుల్ ఉండాలి. ప్యాకెట్లలో ఉన్న ఆహారాన్ని మాత్రమే అందుబాటులో ఉంచాలి. ఇలా చాలా నిబంధనలే ఉన్నాయి. కానీ మానకొండూర్‌లోని సాయి వైన్స్ షాప్ వద్ద ఉన్న పర్మిట్ రూములో ఇవేమీ అమలు కావడం లేదు. బార్ అండ్ రెస్టారెంట్లను తలదన్నేలా పర్మిట్ రూమ్ కొనసాగుతున్నాయి. పదులకొద్దీ టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేయడమే కాదు చికెన్ నుంచి చేప వరకూ అన్ని రకాల మాంసాహారం లభిస్తుండడంతో మందుబాబులు గంటల కొద్దీ అక్కడే తిష్ట వేస్తున్నారు. క్షేత్రస్థాయి ఎక్సైజ్ అధికారుల అండదండలు పుష్కలంగా లభిస్తుండడం, పోలీసు, అధికారుల అజమాయిషీ కొరవడడంతో వైన్‌షాపుల వద్ద పర్మిట్ రూములకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వాటిని నియంత్రించడంలో ఆ శాఖ విఫలమవుతూనే ఉంది. మద్యం షాపులు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అన్నది పరిశీలించడం లేదు. క్షేత్రస్థాయిలో ఉండే ఎక్సైజ్ శాఖ స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌లు, ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు ప్రతి రోజూ వైన్ షాపులపై నిఘా పెట్టాల్సి ఉన్నా వారు ఆ ఛాయలకే రావడం లేదు. నిబంధనలు ఉల్లంఘించే పర్మిట్ రూములను రద్దు చేసే అధికారం ఉన్నా పట్టించుకోవడం లేదు. మద్యం ద్వారా ఆదాయార్జనపై దృష్టి పెట్టడమే తప్ప ప్రజలకు కలుగుతోన్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీంతో వైన్ షాపుల ఓనర్లు ఇష్టానుసారంగా పర్మిట్ రూమ్‌లను నిర్వహిస్తున్నారు. ఫలితంగా గల్లీల్లో ప్రశాంతతకు విఘాతం కలుగుతోందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు స్పందించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

# నేత్రపర్వంగా సాగిన వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**- స్వామివారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు,పుర ప్రముఖులు**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. వందల సంవత్సరాల చరిత్ర గల సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి ఏటా శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా,కన్నుల పండుగగా నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి తర్వాత అన్ని రకాల వాహన సేవలను బ్రహ్మోత్సవాల సందర్భంగా సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వర స్వామికి నిర్వహిస్తారు. అందులో భాగంగా ప్రతి ఏటా పౌర్ణమి నాడు నిర్వహించే స్వామివారి రథోత్సవం బ్రహ్మోత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. గురువారం నిర్వహించిన రథోత్సవంలో భాగంగా రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన రథంపై కొలువుదీరిన శ్రీవారిని దర్శించేందుకు వేలాదిగా భక్తులు బారులు తీరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని తరించారు.



సాయంత్రం రథోత్సవంలో భాగంగా స్వామివారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఆలయంతో పాటు స్వామివారి రథం ఊరేగే వీధులన్నీ గోవింద నామస్మరణతో పులకించి పోయాయి. భక్తుల జయజయ ధ్వనాల మధ్య అధ్యంతం భక్తి రస ప్రపూరితమైన వాతావంణంలో రథోత్సవం కొనసాగింది. అంతకుముందు తెల్లవారుజామునుండి రథంపై కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకున్నారు.సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి దంపతులతో పాటు పలు పుర ప్రముఖులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

**- రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు రథంపై కొలువైన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలని, రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా స్వామి వారు దీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రవంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తోపాటు పుర ప్రముఖులు ,ఆలయ ధర్మకర్తలు, అధికారులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ రీజియన్ ఆర్టీసీ
## బతుకమ్మ, దసరా ఆదాయం 31.50 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

సమకూరిందని కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆదాయ సముపార్జనలో శక్తివంచన లేకుండా కృషి చేసిన సంస్థ సిబ్బందికి ప్రత్యేకంగా డ్రైవర్, కండక్టర్లకు, మా సేవలపై నమ్మకము ంచి ఇంతటి ఆదాయాన్ని ఆర్జించుటలో మాకు సహకరించిన ప్రతి ఒక్క ప్రయాణీకునికి మా సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇదే ఆదర ణను ఇక ముందు కూడా చూపిస్తారని ఆమె కోరారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌ను సరెండర్ చేసిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు గురువారం సరెండర్ చేశారు. జగిత్యాల మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మున్సిపాలిటీలో పరిపాలనకు సహకరించడంలేదని, తనకు అప్పగించిన పనుల్లో కూడా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని సిడిఎంఏకు రాసిన లేఖలో జిల్లా కలెక్టర్ వివరించారు. అంతే కాకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సహకరించకుండా పరిపాలనకు చాలా అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని సిడిఎంఏకు సరెండర్ చేశారు.

## మహర్షి వాల్మీకి గొప్ప కవి,తత్వవేత్త

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి పురస్కరించ ుకొని గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. తొలుత జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వ హిం చుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవి గా, తత్వవేత్తగా పెరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అద న పు కలెక్టర్ (స్థాని క సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్‌కుమార్, డీఆర్డీఓ శ్రీధర్, అధికారులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే... సేవకుడిలా పనిచేస్తా..

**- నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా**
**- ప్రతి పట్టభద్రుడు నవంబర్ 06 లోపు విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలి**
**- సైదాపూర్ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్‌ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం**

**సూర్య సైదాపూర్**




రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. గురువారం సైదాపూర్ మండలంలోని పలు హై స్కూల్,జూనియర్, ఆదర్శ పాఠశాలలో ప్రచారం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫి కేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు. ఎమెల్సీ గా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. మోడల్ స్కూల్ టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ యాప్‌లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

**సూర్య కొత్తపల్లి**

పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 7500 ప్రభుత్వం కొనుగోలు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పత్తి రైతులకు న్యాయం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టీపిడిపీఎంఎ బంద్‌కి ఎస్‌ఎఫ్ఐ -ఏఐఎస్‌ఎఫ్ సంపూర్ణ మద్దతు

**సూర్య కరీంనగర్ టౌన్**




టీపిడిపీఎంఎ ఆధ్వర్యంలో గురువారం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని నిర్వహించడం జరిగింది. ర్యాలీలో పాల్గొని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, జిల్లా నాయకత్వం మద్దతు తెలిపాయి. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యా రంగాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యజమాన్యాలు బంద్‌కి పిలుపునివ్వడం జరిగింది. యజమాన్యాలు రోడ్డు మీదికి వచ్చి ఆందోళన చేస్తూ ఉన్నా గాని ప్రభుత్వానికి కొంచెం కూడా సోయి లేకుండా వ్యవహరించడం చాలా బాధాకరమని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుని కొనసాగించే విద్యార్థులు అనేకంగా ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యా వ్యవస్థ అనిచివేయబడుతుందని ఏ మాత్రం కూడా విద్యార్థులను పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందని వారు అన్నారు. స్వయానా విద్యాశాఖ ముఖ్యమంత్రి చేతిలో ఉన్నా కానీ దానిపై విద్యార్థులకు న్యాయం చేసే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం చేయడం లేదని, ఒక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేస్తానని అధికారంలో వచ్చిన తర్వాత కూడా తెలియజేశారు కానీ మళ్ళీ దాని పైన ఏమాత్రం కూడా స్పందించకపోవడం, నిధులను విడుదల చేయకపోవడం వల్ల యజమాన్యాలు, విద్యార్థులు నష్టపోతున్నారని తెలియజేశారు. ప్రవేట్ కళాశాలలో వారి అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో కళాశాలలను నడపలేని దీనమైన స్థితిలో వారు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేసి ఆదుకోవాలని తెలియజేశారు. లేకపోతే రానున్న రోజుల్లో ఎక్కడికి అక్కడ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్,మరియు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాము, ఎస్ఎఫ్ఐ సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం నడవండి - నడిపించండి

**- ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రతినిధి: సుధాకర్ రావు**

**సూర్య-మానకొండూర్:**



మానకొండూరు బాలుర ఉన్నత పాఠశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం-మహాభాగ్యం ఆరోగ్యంవంతమైన సమాజాన్ని నిర్మించాలంటూ గురువారంసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నమనేని సుధాకర్ రావు,బుర్ర జగదీశ్వర్ గౌడ్ హాజరై వాకర్స్‌తో మాట్లాడారు. ఆరోగ్యం-మహాభాగ్యం, ఆరోగ్యవంతమైనా సమాజాన్ని నిర్మించాలని ఆళ్వార్ దాస్ ప్రపంచ వ్యాప్త సందేశాన్ని వినిపించాలని 1986 సంవత్సరంలో వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మనం నడవడం కాకుండా నడవండి-నడిపించండి, అందరూ ఆరోగ్యంగా ఉండాలి, అందులో మనముండాలి,వాకింగ్,యోగా,జిమ్, స్విమ్మింగ్, సైక్లింగ్ చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు, స్నేహభావం, మానసిక ప్రశాంతత,సంతోషంగా ఉండడానికి ఉపయోగపడుతుందని చెప్పారు. మానకొండూరు వాకర్స్ టీం సభ్యులకు టీ షర్ట్స్ అందజేసిన కానిస్టేబుల్ ఎం.శేఖర్‌ను ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 303 డిస్ట్రిక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ప్రతినిధులు జీ.రవీందర్, జీ.రమణారెడ్డి,పి.కిషన్ రావు,అశోక్, మానకొండూరు వాకర్స్ టీం సభ్యులు నందగిరి రమేష్ కుమార్, ఎలుకపల్లి సుధాకర్, గసిగంటి సంపత్,ఉండింటి ఆంజనేయులు,బొల్లం రామస్వామి,రోద్ద అంజయ్య,దండుగుల లక్ష్మణ్, శ్రవణ్, మురళి, యుండింటి తిరుపతి ,మహమ్మద్ రబ్బాని, గసిగంటి తిరుపతి, మధుసూదన్ రెడ్డి ,వేల్పుల నాగరాజు, వేణువంక సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సరస్వతీ మాత యజ్ఞం

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరినగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 'సరస్వతీ మాత యజ్ఞం' ఘనంగా జరిగినది. డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్ – స్వప్న దంపతులు యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ యజ్ఞం గావించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, పుల్లల శ్యామ్, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, సహ కార్యదర్శి కొండా గంగాధర్,రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ప్రతి మాసం పౌర్ణమి రోజున శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ లో యజ్ఞం ఉంటుందని దేశం కోసం, ధర్మం కోసం లోక కళ్యాణార్థం నిర్వహించే యజ్ఞంలో ఎవరైనా పాల్గొనవచ్చునని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.



## కరీంనగర్‌లో విద్యుత్ స్టేషన్‌పై పిడుగుపాటు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సమీపంలోని పద్మనగర్ విద్యుత్ స్టేషన్ పై గురువారం తెల్లవారుజామున అయిదు గంటల సమీపంలో పిడుగు పడింది. ఉరుములు మెరుపులతో బారి వర్షం కురిసింది. అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు సమాచారం అందించగా సంఘ టన స్థలానికి చేరుకొని సబ్ స్టేషన్‌లో మంటలు అదుపులోకి వచ్చాయి. పిడుగు పడటంతో సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్కో ఎస్ ఈ శ్రీనివాస్ సబ్ స్టేషన్ సందర్శించి పరిశీలించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

## మునిసిపల్ కార్యాలయంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

**సూర్య చొప్పదండి**



ఆది కవి వాల్మీకి మహర్షి జయంతిని గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె. నాగరాజు, చైర్పర్సన్ గుర్రం నీరజ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఆదికావ్యం రామాయణమును సంస్కృతములో రచించినందున వాల్మీకి రామాయణముగా ప్రసిద్ధి చెందిందన్నారు.వాల్మీకి ని ఆదికవి, ఋక్షకుడు, భార్గవుడు, కవికోకిల, వ్యాక్యావిశారదుడు, మహాజ్ఞాని, భగవాన్ వాల్మీకి మహర్షి అని కూడా పిలుస్తారని తెలిపారు.కార్యక్రమములో వైస్-చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిల్ సభ్యులు కొత్తూరి మహేష్, అధికారులు మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య, మహేశుని మల్లేశం, నలుమాచు రామక్రిష్ణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కృష్ణ చైతన్య నియామకం

**06సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మెతుకు కృష్ణ చైతన్యను నియామకం చేసినట్లు తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వరుల గౌతం కుమార్ తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ లో జరిగిన పద్మశాలి సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో కృష్ణ చైతన్యకు నియామక పత్రం అందజేశారు. జిల్లా యువజన సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేశాడని, వారి సేవలను గుర్తించి ఉపాధ్యక్షుడిగా నియామకం చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెతుకు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తన నియామకానికి సహకరించిన పద్మశాలి సంఘం జిల్లా నాయకులు, యువజన సంఘం నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్యాలపెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య చొప్పదండి**



మండలంలోని చిట్యాలపల్లి గ్రామంలో అమరవాది జానమ్మ- కిషన్ రావు, ఆనందమ్మ- శ్రీనివాసరావుల జ్ఞాపకార్థం వారి కుమారులు రాజేశ్వరరావు, మురళీధర్ రావు, ఆనందరావు, రామ గుండం లయన్స్ క్లబ్ సభ్యులు రమాపతిరావు సోదరులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం లో 120 మందికి పరీక్షలు నిర్వహించారు.వీరిలో 38 మందికి ఆపరేషన్ అవసరం ఉండగా వారికి రేకుర్తి ఆసుపత్రి లో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహించి ఆపరేషన్లు చేయిస్తున్న రాజేశ్వరరావు సోదరులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కమీషనరేట్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో నివాళులు అర్పించిన అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఎ. లక్ష్మీనారాయణ, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని వాల్మీకి రచించారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్(అడ్మిన్), శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**సూర్య జగిత్యాల టౌన్**

కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకోవాలని పి ఆర్ టి యు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో గర్ల్స్ హై స్కూల్, వీక్లీ బజార్, పురాణిపేట్, ధరూర్ కాలనీ, ధరూర్ కేజీబీవీ, గాంధీనగర్ హై స్కూల్, పోర్ట్, కాజీపూర హై స్కూల్ పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న



ఉపాధ్యాయులు 2018 నవంబర్ నుండి 2024 నవంబర్ వరకు ఆరు సంవత్సరాల్లో కనీసం మూడు సంవత్సరాలు ఉన్నత పాఠశాలలో బోధించి ఉండాలని వారు తెలిపారు. నవంబర్ ఆరో తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ ఉపాధ్యాయ పి ఆర్ టి యు టి ఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన నూతన ఉపాధ్యాయులను పి ఆర్ టి ఎస్ లో సభ్యత నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు విద్యాదేవి, ప్రధాన కార్యదర్శి పద్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జమున, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందన, రజిత, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీదేవి, షఫీ, ప్రవీణ్, మీర్జా అబ్దుల్లా బేగ్, రాజేష్, బసిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

**సూర్య జగిత్యాల**




పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ డిమాండ్ చేశారు. జగిత్యాలలో గురువారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్లు అందని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురికాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా విద్యార్థులను విస్మరించి విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కారని విమర్శించారు. నూతనంగా ఏర్పడిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది నెలలు కావస్తున్న విద్యార్థులకు న్యాయం చేయలేని దీనస్థితిలో ఉందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాక పేద బడుగు బలహీన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక కళాశాలలో సర్టిఫికెట్ కోసం వెళ్ళిన తరుణంలో ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ డిగ్రీ పీజీ కళాశాలలో ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేని కారణంగా విద్యార్థుల జీవితాలు రోడ్డు పాలవుతున్నాయన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోతే విద్యార్థులకు మద్దతుగా మరింత ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, నగర కార్యదర్శి రాజు, మనోజ్, విశాల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో ఆత్మహత్య

**సూర్య పెగడపల్లి**



అనారోగ్య సమస్యలతో కత్తితో గొంతులో పొడుచుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బతికపల్లి గ్రామానికి చెందిన పోచంపల్లి మల్లయ్య 56 సంవత్సరాల, వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా లివర్, గుండె, కిడ్నీ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా గత ఆరు నెలల క్రితం లివర్ డ్యామేజీ కాగా చికిత్స నిమిత్తం ఎన్ని ఆసుపత్రులు తిరిగినా వ్యాధి నయం కాకపోవడంతో మనస్తాపం చెంది గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో కత్తితో గొంతులో పొడుచుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

## సాఫ్ట్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కె పి ఎస్ విద్యార్థులు ప్రతిభ

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని కెపిఎస్ విద్యార్థులు హర్యానాలో రాష్ట్రంలో అక్టోబర్ 11 నుండి 13వ వరకు నిర్వహించిన 9వ నేషనల్ లెవల్ సాఫ్ట్ బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించారు. తమ ప్రతిభను, పట్టుదలను ప్రదర్శించి, ఈ ఛాంపియన్‌షిప్‌లో 3వ స్థానం సాధించారు.విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా కాంస్య పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులకు కెపిఎస్ కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ గుజ్జేటి వెంకటేష్ అధ్యాపక బృందం, పిఇటి శంకర్, వనిత విద్యార్థుల కృషికి, అంకితభావానికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషిని అభినందిస్తూ, క్రీడల్లో మరింత గొప్ప విజయాలు సాధించాలని ప్రోత్సహించారు.కెపిఎస్ విద్యార్థులు పాఠశాలకు, రాష్ట్రానికి గౌరవం తీసుకురావడం గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధిస్తామని స్కూల్ ప్రిన్సిపాల్ అన్నారు .

## వరి కోతను హార్వెస్టర్ సరియైన పద్ధతిలో కోస్తే తప్ప తాలు తగ్గి నాణ్యమైన పంటను పొందవచ్చు

**- ఎంఎవో జ్యోతి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యల మండలం లోని రామకృష్టాపురం గ్రామంలో గురువారం హార్వెస్టర్స్ యజమానులతో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి మాట్లాడుతూ వరి కోత సమయం లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హార్వెస్టర్ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి హార్వెస్టర్ యజమానుల కు, రైతులకు తగు సూచనలు చేశారు. హార్వేస్టర్ తో పంటలు కోసే సమ యంలో ఫ్యాన్ స్పీడ్ని తగు మోతాదులో పెట్టుకోవడం వల్ల తప్ప,తాలుని అరికట్టి తగ్గించుకోవడంతో పాటు నాణ్యమైన పంటను పొందవచ్చని హార్వె స్టర్ యొక్క RPMని 16 నుండి 18 మధ్య ఉండే విధంగా చూసుకొని వరి కోతను కోస్తే నాణ్యమైన వరి ధాన్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రీష్మ, రాజేష్, హార్వెస్టర్ యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి

**సూర్య, జగిత్యాల అర్బన్**



మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది,వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు వాల్మీకి చిత్ర పఠానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఏది ఏమైనా వాల్మీకి జీవితంలో లోకానికే ఆదర్శమని కొనియాడారు.వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, నారాయణ, సత్యనారాయణ, దేవేందర్ రావు, ఉప్పుగళ్ల మురళీధర్, వై.వేణు గోపాల్ రావ్, బి.రాజేశ్వర్, కండ్లే గంగాధర్, దుబ్బేష్, పబ్బా శివానందం, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్‌ను సన్మానించిన డిగ్రీ కళాశాల సిబ్బంది

**సూర్య మెట్‌పల్లి**



సాధారణ బదిలీలలో భాగంగా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి జగిత్యాల పట్టణంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ పై వెళున్న అటెండర్ భూలక్ష్మిని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్‌లో గురువారం శాలువతో కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య,సీనియర్ లెక్చరర్లు తొంటి దేవన్న,బిల్ల రాజేందర్,మనోజ్ కుమార్,గట్టయ్య,అంజయ్య, శ్రీకాంత్,సత్తయ్య, బోధనేతర సిబ్బంది లక్ష్మీనారాయణ,బాబు,లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదికి అలయన్స్ క్లబ్ ఆత్మీయ సన్మానం

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో నూతనంగా ఎంపికైన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీ డర్ గోనె రాజేష్ కన్నాను గురువారం అలయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయన్స్ క్లబ్ సభ్యులు అయినా గోనె రాజేష్ కన్నా ప్రభుత్వ న్యాయవాదిగా గురువారం బాధ్యతలుస్వీకరించిన సందర్భంగా క్లబ్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గోనెశ్రీహరి, కటకం మల్లికార్జున్, ఖ్యాతం ప్రసాద్, కటకం రాజేంద్రప్రసాద్, కటకం సురేందర్ , పాటిల్ దరుందిప్, ఎ ల్లాలా ఎల్లారెడ్డి, శేఖర్, సురేఖ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మర్రకు తెగులుపై రైతులకు అవగాహన


**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం లోని యామా పూర్ గ్రామంలో గురువారం పసుపు పంటలో మర్రకు రోగం ఎక్కువ సోకుతున్నదన రైతులు నివారణకై అజాస్ట్రోబిన్ డిఫెన్స్ జోన్ డెల్ 200 గ్రాములు పిచికారి చేసుకొని నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మండల విస్తరణ అధికారి సాగర్ రైతులకు అవగాహన కల్పించారు.పసుపు పంటలో ప్రస్తుత దశలో మర్యాద తెగులు ఎక్కువ రావడం జరుగుతుందని దానికి నివారణ ఒక్కటే మార్గం అని పైన తెలిపిన పిచికారి చేసుకుని తెగులు నుండి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు శంకర్ రెడ్డి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా శ్రీకాంత్


**సూర్య పెగడపల్లి**



మండల వ్యవసాయ అధికారి గా ఓరుగంటి శ్రీకాంత్ నియమితులయ్యారు. గతంలో ఇక్కడే ఏవోగా పనిచేసిన వినీల బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## పూడూరు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలోని సాయిబాబా ఆలయంలో పౌర్ణమి సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణం లో భక్తి శ్రద్ధలతో భక్తులు పాడిన పాటలు ప్రత్యేకంగా భక్తి అలరించా యి. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసినా రెస్క్యూ పోటీలు

**సూర్య సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ రెస్క్యూ స్టేషన్‌లో గురువారం 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు ముగిశాయి. ఈ పోటీలలో సింగరేణి వ్యాప్తంగా 6 టీమ్ లు పాల్గొన్నాయి. ఆర్జీ-1 ఒక టీమ్, ఆర్జీ-2,3,ఎఎల్పీ కలిపి ఒక టీమ్, శ్రీరాంపూర్ ఒక టీమ్, బెల్లంపల్లి,మందమర్రి కలిపి ఒక టీమ్, భూపాలపల్లి టీమ్, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు కలిపి ఒక టీమ్ గా పోటీలలో పాల్గొన్నాయి. ప్రథమ చికిత్స, డ్రిల్, కవాతు, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాటుటరీ,ఫ్రెష ఎయిర్ బేస్, రెస్క్యూ & రికవరి వర్క్, థియరీలలో పోటీలు జరిగాయి. టిమ్ సభ్యులకు ఈ పోటీలు జీడికె-7ఎల్.ఇ.పి భూగర్భ గనిలో,మైన్స్ రెస్క్యూ







స్టేషన్ నందు జరిగాయి. ఈ పోటీలను సౌత్ సెంట్రల్ రీజియన్-1 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఎం. సావర్కర్, సింగరేణి సంస్థ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ-1 జీఎం డి.లలిత్ కుమార్, ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, సేఫ్టీ జీఎం కెహెచ్ఎన్ గుప్తా, ఆర్జీ రీజియన్ ఎక్స్ ప్లోజివ్ జీఎం డేబ్బులాల్ బైద్యలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.నాగేశ్వర్ రావు(డి.ఎం.ఎస్ హెచ్ఆర్2), డా. జార్జ్ జాన్ (ఎడిఎంఎస్-ఒహెచ్), జ్ఞానేశ్వర్ (డీడీఎంఎస్ హెచ్ఆర్-3), వెంకన్న బానోతు (డీడీఎంఎస్ హెచ్ఆర్-2), కె.అప్పల నాయుడు (డీడీఎంఎస్ నెల్లూరు), దిలీప్ కుమార్ (డీడీఎంఎస్ మెకానికల్), రాజీవ్ వర్మ (డీడీఎంఎస్ ఎలక్ట్రికల్), పి.సనత్ కుమార్(డీడీఎంఎస్ హెచ్ఆర్1), కమలేశ్ కుమార్ వర్మ (డీడీఎంఎస్ హెచ్ఆర్-1), ప్రేమ్ కుమార్ (డీడీఎంఎస్ హెచ్ఆర్-2), తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు నిందితులకు జైలు శిక్ష

**సూర్య - సుల్తానాబాద్**

కర్రలతో దాడి చేసి ఓ మహిళను గాయపరచిన కేసులో సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ గురువారం ఇద్దరు నేరస్తులకు సంవత్సరం ఆరు నెలలు జైలుశిక్షతో పాటు ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. కేసు వివరాల్లోకి వెళితే నవంబర్ 11, 2018 లో నిందితులు టపాసులు కాలుస్తూ తన ఇంటి కాంపౌండ్‌లో వేసి కర్రలతో దాడి చేసి తలకు బలమైన గాయం చేసినట్లు ఓ మహిళ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా నిందితులపై ఐపిసి 326, 324, 506 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయనైనది. కోర్టులో విచారణ అనంతరం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి శాస్త్రీనగర్‌కు చెందిన కల్వల లక్ష్మయ్య, కల్వల వినీష్‌లకు ఒక సంవత్సరం ఆరు నెలలు జైలు శిక్షతో పాటు ఐదు వందల రూపాయల జరిమానా విధిస్తూ గురువార్ జడ్జి దుర్గం గణేష్ తీర్పు ఇచ్చారు.

## రిటైర్ జీఎంకు నివాళులర్పించిన ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ ఉద్యోగులు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి ఎక్స్ ప్లోజివ్ రిటైర్డ్ జీఎం ఎస్.ఎన్ శివకుమార్ సేవలు ఘనీయమని ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్‌లోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ లో గురువారం ఇటీవల మృతి చెందిన శివకుమార్ కు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గతం లో ఆయన ఇక్కడ చేసిన సేవలను పీఓ నూక రమేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ మేనేజర్ శర్వానన్, అధికారులు, సిబ్బంది సంతోష్ రెడ్డి, మల్లేష్, కాంట్రాక్టర్ వర్గీస్.శ్రీనివాస్ రావు, పి .శ్రీనివాస్ రావు, ఐఎన్టీయు యూనియన్ నాయకులు ఆకుల.వెంకన్న, బి.అశోక్, కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- ఎస్ఐ శ్రవణ్ కుమార్**

**సూర్య-సుల్తానాబాద్**



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకలు

**సూర్య కాల్స్ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ ఎండి వకీల్, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఆర్.ఐ లు రాజేందర్, ఉదయశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**సూర్య పెద్దపల్లి**



మహా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించా రు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ సీతా రాముల చరిత్రను రామా యణం ద్వారా ప్రపంచానికి తెలియపరచాడని ఆది కవి వాల్మీకి మహర్షి అన్ని వర్గాల వారికి ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు తూముల సుభాష్,బొంకూరి భాగ్యలక్ష్మి సన్నీ,పాగాల సోనీ శ్రీకాంత్, తాడూరి పుష్పకళ శ్రీమాన్, టిపిఎస్ వినయ్, జేఏవో నాగవేణి,జూనియర్ అసిస్టెంట్ రామకాంత్, అనిల్,సానిటరి ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్.ఐ కి మాతృ వియోగం

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల్వచెర్ల గ్రామానికి చెందిన భూపాల పల్లి జిల్లా ఎస్.ఐ జంగిలి రమేష్ తల్లి జంగిలి అమృతమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది.ఈమెకు భర్త, పెద్దకుమారుడు జంగిలి సురేష్,రెండో కుమారుడు జంగిలి శ్రీనివాస్ ఉన్నారు. అంత్యక్రియలు గ్రామంలో జరిగాయి. వివిధ పార్టీల నాయకులు గంట వెంకట రమణా రెడ్డి,అరెల్లి కొమురయ్య గౌడ్,కొట్టె సందీప్,కొలిపాక సత్తయ్య, పీవీరావు, తన్నీరు ప్రదీప్,పాలేటి రవి, తాటి.రవీందర్,బంక్ మల్లేష్ తదితరులు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు ప్రకాష్ సునీత,పద్మావతి, కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098కు ఫోన్ చెయ్యాలి

**- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహనా సదస్సు**

**సూర్య సెంటినరీ కాలనీ**



పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 1098 కు ఫోన్ చెయ్యాలని పెద్దపల్లి చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రేనుకుంట్ల సతీష్ అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్-1098 పై అవగాహనా సదస్సు గురువారం రామగిరి మండలం నాగపల్లి జడ్పీహెచ్ఎస్ & ఎంపీపీఎస్ స్కూల్ లో నిర్వహించారు. పిల్లలకు బాల్య వివాహాలు వ్యవస్థ రద్దు అయ్యిందని, అలా చేస్తే చట్టరిత్య చర్యలు ఉంట య్యాన్నారు. పిల్లలను పనిలో పెట్టుకొని పనులు చేయించితే బాల కార్మికుల చట్టం ప్రకారం శిక్ష పడుతుందని అన్నారు. బడి బయట పిల్లలు, తప్పిపోయిన పిల్లలు, పోక్స్ చట్టం, అనాథ పిల్లల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న ఈ 1098కి ఫోన్ చేయాలనీ పిల్లలకు చెప్పడం జరిగింది.పిల్లలు మొబైల్ ఫోన్స్ కి దూరంగా ఉండాలని కోరారు. పిల్లలకు ఎలాంటి ఆపద ఉన్న 24 గంటలు పనిచేయడం జరుగు తుందని, ఈ చైల్డ్ హెల్ప్ లైన్-1098 కి కాల్ చేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెచ్ ఎం లు హైమావతి, సుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తక్షణమే స్కాలర్ షిఫ్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

**సూర్య కాల్స్ శ్రీరాంపూర్**



విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ & పీజీ కళాశాలల యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(USFI) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు USFI పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్ పేర్కొన్నారు. కాలేజీ యజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి విద్యార్థులు చదువు నష్టపోకుండా తరగతులు నిర్వహించే విధంగా కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యార్థుల స్కాలర్ షిప్, ఫీజు రియంబర్ మెంట్స్ విడుదల చేయాలని కోరారు.

## తాగు నీటి సమస్యను పరిష్కరించండి

**సూర్య సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆర్జీ-3 ఏరియా టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి సాంబయ్య గురువారం ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావును కోరారు. సెంటినరీ కాలనీలో తాగునీరు సమస్య గత మూడు నెలలుగా ఎక్కువగా ఉన్నది తెలంగాణ పండుగలు అయినా బతుకమ్మ దసరా పండుగ అప్పుడు కూడా క్వార్టర్లోకి సింగరేణి కార్మికుల కుటుంబాలకు ఆర్జీ-3 యాజమాన్యం సరియైన విధంగా తాగు నీరు సరఫరా చేయలేకపోయిందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నప్పటికీ ఇక్కడున్న యాజమన్యం పూర్తి స్థాయి లో కార్మికుల సమస్యలను పరిష్కరించలేక పోతుందన్నారు.కాలనీలోని క్వార్టర్లలో నీటి సరఫరా ఇవ్వకపోవడం వలన కార్మికుల కుటుంబ సభ్యులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. రెసిడెన్షియల్ కమిటీ తోటి అధికారులు పాదయాత్ర చేసి కాలనీ సమస్యలు తెలుసుకొని పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఆర్జీ-3 జీఎం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని, లేనిచో కాలనీ మహిళల తోటి ఖాళీ బిందెలతో ఆర్జీ-3 జీఎం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి ఉక్కుపాదం

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

గంజాయి, క్లోరోఫామ్, అల్ప్రాజోలం వంటి మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత అధికారులు కలిసికట్టుగా కృషి చేస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన గురువారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేనప్పటికీ ఆంధ్ర, ఒడిశా సరిహద్దు ప్రాంతాలైన వైజాగ్, పాడేరు, అరకు తదితర ఏరియాల నుండి నిజామాబాద్



మీదుగా గంజాయి మహారాష్ట్రకు స్మగ్లింగ్ చేస్తున్నందున గట్టి నిఘా ఉంచాలన్నారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణ చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి విక్రేతలను, దానిని వినియోగించే వారిని గుర్తించి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. అదేవిధంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలను వెలికితీయాలని, పోలీస్, ఎక్సైజ్, రవాణ శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అలవాటుపడకుండా ఉండేందుకు వీలుగా కళాశాలల్లో క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడిన వారిని వ్యసనం మానుకునేలా డీ-అడిక్షన్ సెంటర్లలో చేర్పించాలని అన్నారు. 2023 సంవత్సరంతో పోలిస్తే జిల్లాలో ఈ ఏడాది గంజాయి కేసులు కొంతవరకు తగ్గాయని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ వివరించారు. ఎక్సైజ్ శాఖతో సమన్వయం పెంపొందించుకుని మత్తు పదార్థాల రవాణ, వినియోగాన్ని పూర్తిగా అరికట్టే దిశగా పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, అదనపు డీ.సీ.పీ బస్వారెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఆర్టీసీ ఆర్.ఎం జానిరెడ్డి, డీఐఈఓ రవికుమార్, అటవీ, రవాణ, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కామారెడ్డి హౌసింగ్ బోర్డు కాలనీలో దుండగుల బీభత్సం

**- ఆలయాన్ని ధ్వంసం చేసి విగ్రహాల అపహరణ**

**- దుండగులను పట్టుకుని విగ్రహాలను అప్పగించాలని సిఐకి వినతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీలోని గ్రామ దేవతలైన పోచమ్మ దేవాలయంలోకి నిన్న అర్ధ రాత్రి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు బీభత్సవం సృష్టించి పోచమ్మ, ముత్యాలమ్మ, లక్ష్మమ్మ అమ్మవారి విగ్రహాలు అపహరించడం జరిగింది. వేద పండితుల సమక్షంలో హిందూ ధర్మ సాంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలతో పాటు ఆలయంలోని విలువైన వస్తువులను ఎత్తుకెళ్లడమే కాకుండా ఆలయాన్ని ధ్వంసం చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న హౌసింగ్ బోర్డు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు, ఆలయ పండితులు మరియు హిందూ ధార్మిక సంఘాలు, రాష్ట్ర ఆర్యక్షత్రియ సంఘం అధ్యక్షులు నిట్టు వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ సి ఐ చంద్రశేఖర్ రెడ్డి కి మెమోరాండం సమర్పించి, దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించి 2-3 రోజుల్లో అమ్మ వారి విగ్రహాలను అప్పగించి హిందూ మనోభావాలు కాపాడాలని కోరడం జరిగింది. లేని పక్షంలో కామారెడ్డి పట్టణంలోని అన్ని కుల సంఘాలు, వ్యాపార వాణిజ్య సంఘాలు, మరియు హిందూ ధార్మిక సంఘాలతో సమావేశం అయ్యి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంచి రవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, వార్డు కౌన్సిలర్ నిట్టు కృష్ణమోహన్ రావు, ముప్పారపు ఆనంద్,నిట్టు వెంకట్ రావు, మదాం నవీన్, చింతల రమేష్, అసోసియేషన్ ప్రతినిధులు అంజయ్య, సాయిలు, సిద్దిరామ గౌడ్, నాగేశ్వర్ రావు, ఆకుల నారాయణ, అసోసియేషన్ ప్రతినిధులు, ఆలయ పండితులు,కాలనీ వాసులు మరియు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మహర్షి వాల్మీకికి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి బ్యూరో**



మహర్షి వాల్మీకి గొప్ప కవి అని, తత్వవేత్త గా పేరుగడించారని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించినందున గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి ఆశ్వీయుజ పౌర్ణమి రోజున నిర్వహించుకోవడం జరుగుతున్నదని తెలిపారు. మహర్షి వాల్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఒక కవిగా, తత్వవేత్తగా పేరుగడించారని, మహర్షి వాల్మీకిని ఆదికవిగా అభివర్ణిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- పాల్గొన్న ఆగ్రోస్ చైర్మన్, సబ్ కలెక్టర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లోని బుడ్మి పి. ఏ. సి. ఎస్ పరిధి తాడ్కోల్ గ్రామంలో, బిర్కూర్ మండలం బిర్కూర్ పి. ఏ. సి. ఎస్ పరిధి బిర్కూర్ గ్రామం, బరంగ్ఎడ్గి గ్రామాలలో, వర్ని మండలం హమ్మాపూర్ పి. ఏ. సి. ఎస్ పరిధి హుమ్మాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆగ్రోస్ చైర్మన్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.,తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకుండదని, రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వాన కాలం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నం రకం ధాన్యానికి ప్రోత్సాహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోకూడదని, ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు, కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా, తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ప్రతి ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**



ప్రతీ ఉద్యోగి ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, దైనందిన జీవితంలో ప్రతీ ఒక ఉద్యోగి తన ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంయుక్తంగా గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరంలో 370 మంది ఉద్యోగులు వివిధ పరీక్షలు నిర్వహించుకున్నారు. సి.బి.పి., ఎల్.ఎఫ్.టీ, బ్లడ్‌యూరియా, ఏ1సి, మొదలగు పరీక్షలు నిర్వహించుకున్నారు. ఇందులో కొంతమందికి శుక్రవారం రోజున డాక్టర్ల సూచన మేరకు లిపిడ్ ప్రొఫైల్, బి 12, థైరాయిడ్, తదితర పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ నేతృత్వంలో ఈ ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, DOWA అధ్యక్షులు రాజారాం, కార్యదర్శి దయానంద్, టీ.ఎన్.జి. ఒ. అధ్యక్షులు వెంకట్ రెడ్డి, టీ.జి. ఒ. అధ్యక్షులు దేవేందర్, కార్యదర్శి సాయిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఆరోగ్య మహిళపై అవగాహన కల్పించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు.గురువారం రేకుర్తిలోని బస్తీ దవాఖానను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్, మందుల గది, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డీఎంహెచ్ఓ సుజాతను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బస్తీ దవాఖానాలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు, రోగనిర్ధారణ పరీక్షల గురించి మహిళలకు వివరించాలన్నారు. కుక్కపాము కాటు బాధితులు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పించేలా బస్తీ దవాఖానాలో టీవీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యాధికారి మౌళ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ సనా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

### పవిత్రమైన రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించిన మహర్షి వాల్మీకి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహర్షి వాల్మీకి తన కవిత్వం ద్వారా సామరస్యం, ప్రేమ, త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని చూరగొన్నారని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ రామాయణ కావ్యం వెలుగులో మానవాళి సుభిక్షంగా ఉండాలని కోరుతుంటూ అందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, పి, రాంబాబు, గౌతమ్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంతరావు, ఆర్డిఓ మధుసూదన్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య వెల్గటూర్**



అనారోగ్యం బారిన పడి ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలకు సీఎం ఆర్ ఎఫ్ చేయూతనిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 106 మంది లబ్ధిదారులకు మంజూరైనా రూ. 27.46 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మెరుగు మురళీ గౌడ్, బొప్పు తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, గోపతి నరేష్, వేల్పుల రవి, తిరుపతి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో గతంలో దరఖాస్తు చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నట్లు కమిషనర్ ఎస్. సమ్మయ్య తెలిపారు. దరఖాస్తుదారుడు దరఖాస్తుకు సంబంధించిన పలు సర్టిఫికెట్లను అధికారులకు అందజేయాలని కోరారు. ఎల్ఆర్ఎస్ కోసం చేసిన దరఖాస్తుదారులు తమ స్థలాలను అధికారులు పరిశీలించే విధంగా చూడాలని ఆయన కోరారు. స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టిపిఎస్ అశ్వినీ గాంధీ, 30 వార్డుల వార్డు అధికారులు పాల్గొన్నారు.

### ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**సూర్య హుజురాబాద్**



వాల్మీకి జయంతి గురువారం హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టిపిఎస్ అశ్విని గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

## - కొనుగోలు కేంద్రాల్లో సరైనా వసతులు కల్పించాలి
## - టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి
## - రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య కోనరావుపేట**



వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేస్తున్న కొను గోలు కేంద్రాలలో సరైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేటి నుంచి ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా అవస రమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా గన్ని సంచుల నిల్వలను ఎప్పటి కప్పుడు పరిశీలించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేసి వెంటనే సంబంధిత రైస్ మిల్లు లకు తరలించాలని, సన్న బియ్యం కొనుగోలు సమయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరా, టెంట్, కుర్చీలు వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, తహాశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, ఎంపీడీఓ శ్రీనివాస మూర్తి, తదితరులు ఉన్నారు.

---

# పోలీస్‌లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య చందుర్తి**



చందుర్తి పోలీస్ స్టేషన్ను గురువారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు, స్టేషన్ రికార్డ్లు పరిశీలించి కేసుల దర్యాప్తు విషయంలో అధికా రులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. బ్లూ కోల్ట్ పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్‌కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటు పై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100, షీ టీమ్స్, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహిం చడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

---

# లైసెన్సు లేని పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి

**- బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్**

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలో రైతుల తో కలిసి రాస్తారోకో నిరసన వ్యక్తం చేశారు. ఆరుగాలం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సరం కాలం సరిగ్గా సహకరించక ఎకరానా ఎనిమిది క్వింటాళ్లు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్సు లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారు. అలాగే రైతులు పత్తి మిల్లులోకి తీసుకుపోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7500 ఏదైతే ఉందో, మిల్లులో రైతుకు ఆ ధర అమలు కావడం లేదు. మరి ఒక పక్క కేంద్ర ప్రభుత్వం, మద్దతు ధర క్వింటాల్కి 7500 ,ప్రకటించినప్పటికీ మిల్లులలో అమలు కావడం లేదు పత్తి మిల్లు వ్యాపారస్తులు 6000 రూపాయలకే క్వింటాలకు ధర నిర్ణయించి అడ్డగోలు దోచుకుంటున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం కలెక్టర్ చొరవ తీసుకొని పత్తి మిల్లు యజమానులతో చర్చలు జరిపి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా అలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులను దోపిడి అరికట్టాలని ఈ సంద ర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన పెద్ద ఎత్తున రైతులతో కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు కూడా వెనుక డుగు వేయమని హెచ్చరిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేలా మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పి సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, సిపిఎం పార్టీ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, బిఎస్పి నాయకులు రాజలింగం, రైతులు చింతలింబాద్రి, సింగిరెడ్డి మోహన్, రాజనర్సు, బొజ్జ శీను, ఎడపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# మహా పాదయాత్రను చేపట్టిన అయ్యప్ప దీక్ష దారులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల హరి హరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం నుండి అయ్యప్ప దీక్ష దారులు గురువారం రోజున శబరిమలైకి పాదయాత్ర ద్వారా బయలు దేరారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ రాచ విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న దీక్షాదారులు 40మంది శబరిమలైకి పాదయాత్ర ద్వారా బయలుదేరారు. 50 రోజుల పాటు ఈ పాదయాత్ర శబరిమలై వరకు సాగనుంది. పాద యాత్ర సందర్భంగా స్వాములకు బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి పూలమా లలు వేసి పండ్లు అందించారు. లోక కళ్యాణార్థం సిరిసిల్ల పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ ఈ మహాపాదయాత్ర చేపడు తున్నట్లు రాచ విద్యాసాగర్ గురుస్వామి తెలిపారు.

---

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సమావేశం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని వ్యవసా య మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం ఏఎంసీ ఛైర్మన్ లకావత్ రాములు నాయక్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించా రు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ లక్ష్మన్, డైరెక్టర్లు చంద్ర మౌళి, శ్రీనివాస్, సంతోశ్, మంజుల, కాంతయ్య, కల్పన, బానోతు రాజు నాయక్, మదన్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



---

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీచేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య వీర్నపల్లి**



బంజరు గ్రామం తుడుము రాజెల్లయ్య కు 45000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పర్లపల్లి దేవయ్య చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడు తూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గ పేద ప్రజలు ధ్యేయమని, నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చెక్కులను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పర్లపల్లి దేవయ్య, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లెంకల లక్ష్మణ్, డైరెక్టర్ నక్క శ్రీనివాస్, డైరెక్టర్ చంద్రమౌళి, తుడుమ్ రవీందర్, కన్నం దేవరాజు, జలంధర్, కాంతయ్య, మల్లయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై అవగాహన

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మానసి క ఆరోగ్యంపై మానసిక వైద్య నిపు ణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వ ర్యంలోగురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మత్తు పదా ర్థాలకు బానిసయితే శారీరక మానసిక సమస్యలు ఎదురవుతాయని తెలి పారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు టోల్ ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలిపి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి సిహెచ్ఓ రమేష్ సూపర్వైజర్లు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**- సిరిసిల్ల ఆర్డీవో రమేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని సిరిసిల్ల ఆర్డీవో రమేష్ హెచ్చరిం చారు. సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ బైపాస్ రోడ్డు వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలోకి గురువారం లబ్ధిదారులు ప్రవేశించి శుభ్రం చేసుకున్నారు. ఈ విషయం తెలిసిన అధికారులు పోలీసుల సహాయంతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమిం చుకున్న లబ్ధిదారులను ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వ హయాంలో శాంతినగర్ బైపాస్ రోడ్డు వద్ద నిర్మించిన 204 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వివిధ కారణాలవల్ల లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినందున డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ పై ఇంకా మార్గదర్శకాలు విడుదల కాలేదని తెలిపారు. అందువల్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అధికారికంగా లబ్ధిదారులకు అందజేసే అంతవరకు ఎవరు ఆక్రమించుకోకూడదని ఆయన కోరారు. ఒకవేళ ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు.

# రాజన్న ఆలయ ఉద్యోగికి పదోన్నతి

**సూర్య వేములవాడ**



రాజన్న ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బొడుసు మహేష్‌కు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి ఉత్తర్వులు ఈరోజు ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ పురాణం వంశీ, కూరగాయల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆది

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన అన్నాడి బుచ్చి రామవ్వ కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హన్మాజీపేట గ్రామానికి చెందిన విక్కుర్తి దిలీప్, సుర అనిల్ కుటుంబ సభ్యులను వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో అర్ధాంతరంగా మృతి చెందడం పట్ల ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆయన ప్రార్థించారు.

## వేములవాడ నియోజకవర్గ

# రోడ్లకు, బ్రిడ్జిలకు మహర్దశ

### - రూ.15 కోట్లు మంజూరు - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు

**సూర్య, వేములవాడ**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రోడ్లకు, బ్రిడ్జిలకు ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసింది. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో 1 కోటి 65 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. కోలనూరు నుండి రామన్నపేట గ్రామంలో రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణానికి 1 కోటి 90 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది.సుద్దాల క్రాస్ రోడ్స్ నుంచి మంగళపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణానికి 1 కోటి 30 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. మల్కపేట గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి రామాలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి 90 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. మేడిపల్లి మండల పరిధిలో పోరుమల్ల గ్రామం నుండి అయోధ్య వరకు 2 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. కొండాపూర్ గ్రామంలో శ్రీ సీతారామ స్వామి ఆలయ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి 83 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. కథలాపూర్ మండల పరిధిలో కథలాపూర్ మండలం దులూరు గ్రామం నుండి తక్కలపల్లి గ్రామంలోని మహాలక్ష్మి దేవాలయం మధ్యలో లో లెవెల్ వంతెన నిర్మాణానికి 85 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది. కథలాపూర్ మండల కేంద్రంలో కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డు నిర్మాణానికి 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసింది. చందుర్తి మండల పరిధిలో సనుగుల గ్రామంలో సనుగుల నుండి (గంగిరెద్దుల కాలనీ) మాకుల ఎల్లమ్మ వరకు 1 కోటి రూపాయల నిధులు మంజూరు చేసింది. మూడపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి హైస్కూల్ వరకు స్లాబ్ &



కల్వర్టు నిర్మాణానికి 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. వేములవాడ రూరల్ మండలం మారుపాక గ్రామంలో ఎస్సి కాలనీ నుండి రాజనగర్ వరకు 35 లక్షలు రూపాయల నిధులు మంజూరు చేసింది. రుద్రంగి మండల కేంద్రంలోని రామకృష్ణాపూర్ వద్ద కల్వర్టు నిర్మాణానికి 62 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. రుద్రంగి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమాన్ టెంపుల్ మీదిగా ఇంద్ర చౌక్ వరకు రోడ్డు నిర్మాణానికి 1 కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా నిధులు మంజూరుకి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిందితుల అరెస్టు



**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ఈనెల 14న అర్ధరాత్రి పట్టణానికి చెందిన బోయిని సాగర్ అలియాస్ కళ్యాణ్(మంచోడు) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. హత్య చేసిన నిందితులను గుర్తించి గురువారం పట్టుకున్నట్లు మెట్పల్లి డి.ఎస్.పి కె. ఉమామహేశ్వరరావు కోరుట్ల సర్కిల్ కార్యాలయంలో సిఐ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ లతో కలిసి విలేకరుల సమావేశంలో తెలిపారు .ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 13న రాత్రి 11 గంటల సమయంలో స్థానిక ప్రకాశం రోడ్డుకు చెందిన పంబాల మధు, ఇప్పకాయల నరేష్ లతో మృతుడు సాగర్ ల మధ్య జరిగిన గొడవల నేపథ్యంలో ఆ విషయంగా గుద్దేటి వెంకటేష్ వారి మధ్య రాజీ కుదురుచడానికి ప్రయత్నాలు చేసినా మృతుడు సాగర్ అందుకు ఒప్పుకోనక ఎప్పటికైనా మధు, నరేష్ లను చంపుతానని సాగర్ బెదిరించినాడని వెంకటేష్ తో చెప్పగా ఈ క్రమంలో అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో తన అనుచరులతో కలిసి ప్రకాశం రోడ్ లోని పంబాల నాగరాజు ఇంటికి వెళ్లి అతనితో గొడవ పడి నానా హంగామా సృష్టించగా ఆ సమాచారం అందుకున్న గుద్దేటి వెంకటేష్, గుద్దేటి విజయ్, రాకేష్ లు నాగరాజు ఇంటికి వెళ్లి అక్కడ నాగరాజు తో గొడవ పడుతున్న మృతుడు సాగర్ ను వారి ఇంటి నుండి బయటకు గుంజుకొని వచ్చి నాలుగు రోడ్ల కూడలి నందు సాగర్ ను నెట్టివేయగా కింద పడిపోయిన సాగర్ ను గుద్దేటి వెంకటేష్ తన వద్ద గల కత్తితో గొంతు కోసి చంపారని అనంతరం నిందితులు సంఘటన స్థలం నుండి పారిపోగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో మెట్పల్లి డిఎస్పి కే ఉమామహేశ్వర రావు పర్యవేక్షణలో కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై ఎస్ శ్రీకాంత్, సిబ్బంది ఎల్లయ్య, పురుషోత్తం, విజయ్, సత్తయ్య లు నిందితులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు చేపట్టగ గురువారం ఉదయం కోరుట్ల శివారు లోని గుద్దేటి వెంకటేష్ యొక్క నాగులమ్మ బిక్స్ ఫ్యాక్టరీ నందు నిందితులు ఉన్నారని సమాచారంతో కోరుట్ల సిఐ బి. సురేష్ బాబు , ఎస్సై శ్రీకాంత్ వారి సిబ్బందితో అక్కడికి వెళ్లి 5 గురు నిందితులను పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి మృతుడిని చంపడానికి ఉపయోగించిన ఒక కత్తి, రెండు బైకులు ,నాలుగు సెల్ ఫోన్ లను పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనపరుచుకున్నారు. నిందితుడు A-2 పంబాల నాగరాజు పరారీ లో ఉన్నాడని అతడిని త్వరలో పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. అదే విధముగా ఈ కేసు విచారణలో ఇంకెవరైనా నిందితుల ప్రమేయం ఉంటే వారిపై కూడా చట్ట పరముగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపి నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన కోరుట్ల సిఐ బి.సురేష్ బాబు, కోరుట్ల ఎస్ ఐ. ఎస్. శ్రీకాంత్ వారి సిబ్బందిని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డిఎస్పి కే ఉమామహేశ్వరరావు అభినందించినారు.

# జిల్లాలో ఆయిల్ పాం సాగు పెంపునకు కృషి చేయండి

### - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లాలోని ఏవోలు ఏఈవోలు, హార్టికల్చర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం 2300 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 251 ఎకరాలు మాత్రమే సాగయినట్లు పేర్కొన్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యం చేరుకోవాలన్నారు. గ్రామాలకు వెళ్లి రైతులకు ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, సబ్సిడీపై అందించే




డ్రిప్ పరికరాలు, మూడేళ్ల పాటు అందించే నిర్వహణ ఖర్చులను వివరించాలన్నారు. పంట సాగు చేసిన రైతులకు నిర్వహణ ఖర్చులు వారి బ్యాంకు ఖాతాలో జమవుతున్నాయా లేదో తెలుసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ లో సాగు చేసే అంతర పంటతో వచ్చే లాభాలను వివరించాలన్నారు. ప్రతి ఏఈఓ, తప్పని సరిగా 25 ఎకరాలకు తగ్గకుండా రైతులనుఎంపిక చేసి వారిని రైతు వేదిక లో నిర్వహించే రైతు నేస్తం ప్రోగ్రాం రోజున పిలిచి ఆయిల్ పాం లాభాలు వివరించి వారిని ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలి. ప్రతివారం హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు దీనిపై సమావేశం నిర్వహించుకొని ఆ రిపోర్టును జిల్లా అధికారుల వాట్స్ అప్ గ్రూప్ లో జిల్లా కలెక్టర్ కి సమర్పించాలి. గ్రామాల్లో ఖాళీగా ఉన్న భూముల యజమానులను ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ జిల్లా అధికారి కమలాకర్ రెడ్డి , ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి"

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 15 వరకు కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన", "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " కోసం జిల్లా పరిధిలో ఉన్న అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక భరోసా ఇస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఖచ్చితంగా శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని బ్యాంకుల కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణ రూపొందించామని అమలు పరచడానికై తగు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు.

## వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురు వారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆది కవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బోయవాణిగా జీవితం గడిపిన వాల్మీకి నారద మహర్షి దివ్య ఉపదేశంతో ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహా గ్రంధాన్ని 24 వేల శ్లోకాలతో ఆది కావ్యంగా పూర్తి చేసిన గొప్ప వ్యక్తి శ్రీ మహర్షి వాల్మీకి అని అన్నారు. మనుషుల్లో మంచి మార్పు వస్తే గొప్ప వారిగా ఎదగడంలో శ్రీవాల్మీకి మహర్షి మనందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. మన చరిత్రను మలుపు తిప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. వాల్మీకి మహర్షిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, బిసి వెల్ఫేర్ అధికారి రాజమనోహర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాం రెడ్డి, సూపరిండెంట్లు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

## ఆసుపత్రులలో అవసరమైన పరికరాల ప్రతిపాదనలు రూపొందించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రులలో అవసరమైన పరికరాలకు ప్రతిపాదనలు రూపొందించాలని, వాటిని మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,సబ్ సెంటర్లు, రోగులకు మెరుగైన వైద్యం అందించే దుకు అవసరమైన పరికరాలు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత అధికారులతో గురువారం కలెక్టర్ సమీక్షించారు.పెద్దపల్లి జిల్లాలో నూతన ంగా మంజూరైన 18 ఆరోగ్య సబ్ సెంటర్ల నిర్మాణ పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈఈ పంచాయతీరాజ్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 18 పి.హెచ్.సి లకు గాను ఇప్పటి వరకు 8 పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందాయని, మిగిలిన పి.హెచ్.సి లు ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ పొందే దిశగా అవసరమైన చర్యలు తీసుకో వాలని, అదే విధంగా 3 ఆరోగ్య సబ్ సెంటర్ల ఉన్న ఎన్.క్యూ.ఏ సర్టిఫికేషన్ మరో 25 ఆరోగ్య సబ్ సెంటర్లకు వచ్చేలా చూడాలని, దీనికి పాటించాల్సిన అంశాలు, అవసరమైన సామాగ్రి, కల్పించాల్సిన మౌలిక సదుపాయాల పై సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వద్ద ఉన్న సామాగ్రి,ఎక్కడ అవసరమైన వైద్య పరికరాల పై కూడా నివేదిక తయారు చేయాలని, క్రమ పద్ధతిలో మంజూరు చేసే అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-రైతును రాజు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం - చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.**

**-సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ -రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మామిడిపెల్లి, నిజామాబాద్ గ్రామల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట(01)**

రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని,రైతును రాజుగా చూడాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి సంకల్పమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలం మామిడిపెల్లి,నిజామాబాద్ గ్రామాల్లో ఐకేపీ,ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ...ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు.మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ పంపిణీ ఫైల్ పై తొలి సంతకం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోళ్ళు జాప్యం జరిగిందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలను సరైన సమయానికి ప్రారంభించడం జరిగిందని, క్షేత్ర స్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో చేపడుతామని అన్నారు. రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారని గుర్తు చేశారు. రుణమాఫీ లో భాగంగా సుమారు 18



వేల కోట్ల రూపాయలను 22 లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు. సాంకేతిక సమస్య వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమ కాలేదని, అవి జమ చేయడానికి వ్యవసాయ శాఖ, బ్యాంకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి 31 వేల కోట్ల ద్వారా రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రస్తావించారు. రైతుల సంక్షేమం కోసం అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అహర్నిశలు శ్రమించేవాడని, అదే స్ఫూర్తితో ప్రస్తుతం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో పెట్టిన 9 ప్రాజెక్టుల్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉందని, మన ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా మరింత సస్యశ్యామలం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. మల్కపేట రిజర్వాయర్ లో నీటిని నింపి కోనరావుపేట మండలంలోని సుమారు 7 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. ధాన్యానికి 17 శాతం తేమ వచ్చాక ధాన్యం తూకం వేయడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల వసతులు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ధాన్యం అమ్మిన తర్వాత రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు.అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ.... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఎక్కడో అమ్ముకోకుండా రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు దళారులను మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.. ధాన్యం కొనుగోలు చేశాక 48 గంటల్లో రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు..జిల్లా పరిధిలో 258 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.. రైతులకు సరిపడా గన్ని సంచులు అందుబాటులో ఉంచామని ,అలాగే లారీల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.. సంబంధిత ప్రభుత్వ అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటారని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే వారి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. రైతుల సౌకర్యార్థం ప్రతీ కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్ కవర్లు, ప్యాడీ క్లీనింగ్ మెషీన్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ శేషాద్రి,తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,ఎంపీడీఓ శ్రీనివాస్ మూర్తి, కోనరావుపేట ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు తాళ్ళపల్లి ప్రభాకర్,గొట్టే రుక్మిణి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దేవరకొండ నరసింహ చారి, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,రాస రవీందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వ్యవసాయ అధికారులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.






# సీఎం రేవంత్,ఎమ్మెల్సీ జీవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల,చెర్ల కొండాపూర్ గ్రామల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఇటిక్యాల గ్రామానికి అనేక అభివృద్ధి పనులు చేశారని, అందులో ఎస్సీ కాలనీ నుండి వడ్డెర కాలనీ వరకు సిసి రోడ్డు నిర్మించారని,అట్లాగే వడ్డెర కాలనీ నుండి ప్రభుత్వ కాలేజీ వరకు రోడ్డు నిర్మాణానికి 1కోటి 64 లక్షలు మంజూరు ఇప్పించారని,ఆదర్శ మోడల్ స్కూల్ పిల్లల అవస్థలను గమనించి, ఫిబ్రవరిలోనే ప్రతిపాదనలు పంపి, ప్రభుత్వం తో



64 లక్షల రూపాయలు మంజూరు తీసుకువచ్చినందున పాలాభిషేకం చేస్తున్నామని వారు అన్నారు. అలాగ్టే చెర్ల కొండాపూర్ నుండి మైతాపూర్ వరకు బీటి రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి 86 లక్షల నిధులు మంజూరు చేయగా సీఎం రేవంత్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీడిసి అధ్యక్షులు గంగారెడ్డి యాదవ్, కాటి పెల్లి గంగారెడ్డి,ఆదిరెడ్డి,శ్రీనివాస్ యాదవ్,జలంధర్ రెడ్డి,అంజిరెడ్డి,రాంరెడ్డి,స్వామి రెడ్డి,లక్ష్మణ్,చర్ల కొండాపూర్ నాయకులు ఆకుల లక్ష్మీ నారాయణ,అల్లకొండ సుదర్శన్, పల్లికొండ రమేష్,ఆకుల రాజేందర్,నానం రాజేందర్,ఆర్మూరి నరేష్,నర్సయ్య, దేవయ్య, గంగారెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పాటు అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. గురువారం వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి, హన్మజిపేట గ్రామాల్లో పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిద చెక్కులను పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్నా నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని అందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచడం జరిగిందని పేర్కొన్నారు..

## మండలానికి ఐదుకోట్ల డెబ్భై ఐదు లక్షల నిధుల మంజూరు

**సూర్య కోనరావుపేట**

మండలంలోని వివిధ గ్రామాలకు రోడ్లకు,బ్రిడ్జి నిర్మాణానికి రూ.ఐదు కోట్ల డెబ్భై ఐదు లక్షల సి ఆర్ ఆర్ నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని సుద్దాల క్రాస్ రోడ్ నుండి మంగళపల్లి రూ1 కోటి 30 లక్షలు ,కొలనూర్ నుండి రామన్నపేట బ్రిడ్జి కు 1 కోటి 90 లక్షలు,పల్లిమక్త రోడ్ కు 1 కోటి 65లక్షలు,మల్కాపేట రామాలయానికి సీసీ రోడ్ కు 90 లక్షలు మంజూరైనట్లు తెలిపారు.మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్కకు,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కు మండల ప్రజల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## కొండ గట్టు గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న భూపతి పూర్ వాసులు

**సూర్య,రాయికల్**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొండ గట్టు గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామ రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం పౌర్ణమి రోజున ఉదయం ఏడు గంటలక చిలుకూరి బాలాజీ దేవాలయ,శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ 20 వ గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రామ భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.రామనామ స్మరణతో గిరి ప్రదక్షణ ఘనంగా నిర్వహించారు.

## తప్పుడు వార్త కథనాలపై చర్యలు తప్పవు

**- అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయం పై తప్పుడు వార్త కథనాలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానల్ పై చట్ట పరంగా న్యాయపరమైన చర్యలు తీసుకోనున్నట్లు జగిత్యాల జిల్లా పరిషత్ సీఈవో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. గురువారం ఒక యూట్యూబ్ ఛానల్ లో జిల్లా పరిషత్ కార్యాలయంలో కీచకుడు అనే పేరుతో కార్యాలయం అధికారులు, ఉద్యోగులు, చాలా సిబ్బందిపై తప్పుడు కథనాలు ప్రసారమయ్యాయని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఉద్యోగుల మనోభావాలు దెబ్బతీసే విధంగా, ప్రతిష్టకు భంగం వాటిలో విధంగా చానల్లో తప్పుడు ప్రసారాలు చేశారని అన్నారు. ఆ ఛానల్ నిర్వాహకులపై చట్టరీత్యా న్యాయ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్దార్ రవీందర్ సింగ్ గెలువాలని పాదయాత్ర

**సూర్య కరీంనగర్ టౌన్**

జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుడు సర్దార్ రవీందర్ సింగ్ గెలువాలని కరీంనగర్ వేంకటేశ్వర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజనేయ స్వామి వారి ఆలయం వరకు శాతవాహన స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ, ఉస్మానియా, కాకతీయ, యూనివర్సిటీల 200 మంది విద్యార్థులు దాదాపుగా 40 కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టబోతున్నామని శాతవాహన జేఏసీ (చైర్మన్) వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య అన్నారు. ఈ పాదయాత్రలో దారి పొడుగునా కరీంనగర్ మేయర్‌గా ఉన్నప్పుడు వారు చేసిన కార్యక్రమాలు నగర అభివృద్ధి కోసం స్మార్ట్ సిటీ, అదేవిధంగా కరీంనగర్ ప్రజలకు వారు చేసిన



సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియలు, ఇంటింటికి ఒక్క రూపాయికే మంచినీళ్ల నల్ల, కేవలం రూపాయికే మహిళలకు న్యాప్కిన్స్, పదవ తరగతి విద్యార్థులకు సరస్వతి ప్రసాదం దేశమే ఆశ్చర్యపడేలా రూపాయి పథకాల రూపకర్తగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ నాలుగు జిల్లాలలో ఉన్నటువంటి పట్టభద్రులకు కేవలం ఒకే ఒక్క రూపాయితో హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తామని సర్దార్ రవీందర్ సింగ్ ఇప్పటికే ప్రకటించారు అని అన్నారు. కావున పట్టభద్రులు ప్రశ్నించే గొంతుకగా సర్దార్ రవీందర్ సింగ్ గెలిపిస్తే చట్టసభల్లో ప్రతిపక్ష సభ్యుడిగా ప్రభుత్వానికి నిరుద్యోగుల సమస్యల మీద, పట్టభద్రుల సమస్యలు మీద పోరాడే నాయకుడిగా వారికి నాలుగు జిల్లాలలో ఉన్న పట్టభద్రులు సర్దార్ రవీందర్ సింగ్ కే తొలి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలనే వివరిస్తూ మా పాదయాత్ర సాగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీల జేఏసీ నాయకులు అరుణ్ కుమార్, సత్యనారాయణ, రాము యాదవ్, నైతే మహేష్, బండ అశోక్, భారతం అఖిల్, బోద కుంటి రమేష్, గడ్డమీద రాజశేఖర్, సాయినాయక్, తాళ్ల రాకేష్, ములకల విజయ్, శివ పవన్, సుధీర్, వంశీ, అనిల్, శ్రీకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి

**సూర్య, హుజూరాబాద్**



సమాచార చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదని, సమాచార కమిషనర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ తెలంగాణ కంపియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ గూడూరు స్వామి రెడ్డి అన్నారు. గురువారం యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ తెలంగాణ కంపియన్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఏ విభాగాల్లోనైనా అన్యాయం జరిగితే దానిపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరణ పొందే వీలు ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం కింద వివరణ అడిగినప్పుడు అధికారులు స్పందించి వెంటనే దానికి సంబంధించిన వివరణ పత్రాలు విధిగా అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అధికారులు వివరణ ఇవ్వకపోతే వారిపై చట్టపరమైన చర్యలకు కూడా వెళ్లవచ్చు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలని అన్నారు. కొన్ని వేల సంఖ్యలో సమాచార హక్కు చట్టం కింద వేసిన దరఖాస్తులు ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలంటే సమాచార కమిషనర్లను వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా గతంలో మాదిరిగానే పదవ తరగతి సమాచార హక్కు చట్టం పాఠ్యాంశాన్ని తిరిగి చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ తెలంగాణ కంపియన్ కమిటీ సభ్యులు సిహెచ్ జనార్ధన్, బండి లక్ష్మారెడ్డి, నలుగురు మొగిలయ్య, పోలేపాక విల్సన్, కంకణాల జనార్ధన్, తులసి లక్ష్మీమూర్తి, ఇల్లందుల సమ్మయ్య, వెంకన్న, శ్రీకాంత్, రాజేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు ఫీజురీయింబర్స్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

**సూర్య, హుజూరాబాద్**



పెండింగ్ లో ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లని తక్షణమే విడుదల చేయాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజాల రేవంత్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నటువంటి 8000 వేల కోట్ల స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్‌ని తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు పై చదువులు చదవలేక ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ కోసం కళాశాలలకు వెళితే స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకపోవడం వల్ల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అదే విధంగా లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమైపోతున్నారని, గత ప్రభుత్వం విద్యార్థులను విస్మరిస్తే ఆ ప్రభుత్వం కనపడకుండా పోయిందని, అలాంటి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాకుండా ఉండాలంటే పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తక్షణమే స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ని విడుదల చేయాలని ఆయన అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా జాయింట్ సెక్రెటరీగా బైరెడ్డి వెంకటరమణారెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సమావేశాన్ని కరీంనగర్‌లో జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ నియామకాన్ని ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ సెక్రెటరీగా మండలంలోని పాతర్లపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రమణారెడ్డి నియామకం కాగా, జిల్లా కార్యవర్గ సభ్యునిగా లక్ష్మాజి పల్లి గ్రామానికి చెందిన తాళ్ల పాపిరెడ్డిలను నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డికి సహకరించిన రెడ్డి సంఘాల ఐక్యవేదిక సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

## వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలో రెండురోజుల నుంచి వేంకటేశ్వరస్వామి అలివేలు మంగ పద్మావతి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం అలివేలు మంగ పద్మావతి వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని పూసల సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి ఆలయ ఆవరణలో ప్రత్యేక కల్యాణవేదిక ఏర్పాటుచేసి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కల్యాణోత్సవాన్ని తిలకించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదానంలో పాల్గొన్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను పురవీధుల్లో మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

## కన్నుల పండువగా గరుడ సేవ


**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శ్రీ హరిహర దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామి వారికి గరుడ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ మూర్తులను గరుడ వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా చిన్నారులు యువకులు మహిళలు కోలాటం ఆడారు. గోవింద నామ స్మరణతో భజన కీర్తనలతో గ్రామమంతా మార్మోగింది. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. శుక్రవారం రథోత్సవం అనంతరం ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ధర్మకర్తలు పూజారులు తెలిపారు.

## అయ్యప్ప దర్శనానికి శబరిమలకి పాద యాత్ర

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలానికి చెందిన తిరుకోవెల సురేందర్ రాయికల్ మండలంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మూడోసారి గంట స్వామి గా దీక్ష స్వీకరించారు. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమలకు పాదయాత్ర చేపట్టారు. అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలని ఈ పాదయాత్ర చేస్తున్నానని దీక్ష స్వామి అన్నారు. సాంప్రదాయ పద్ధతిలో నియమాలు పాటిస్తూ, అయ్యప్ప స్వామి ని స్మరిస్తూ వ్రతం ఆచరిస్తూ శబరిమలకు పాదయాత్ర చేపట్టారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి బిసి**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ లో బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజులతో కలిసి డిఆర్‌ఓకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్ మెంట్ అంద లేదని 2021-22 సంవత్సరం నుండి జిల్లా బీసీ సంక్షేమ శాఖలో 114 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకు పోయాయని తెలిపారు. విద్యార్థులు కళాశాల యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కళాశాలల యామాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. దీనితో చివరి సంవత్సరం పూర్తి అయిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని అన్నారు. గత మూడు సంవత్సరముల నుండి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం మాత్రం నిధులు విడుదల అని ప్రకటన ఇస్తుందే తప్ప అవి కళాశాలలకు మాత్రం రావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ మాటలు కోటలు దాటుతాయి తప్ప చేతలు మాత్రం గడప దాటటం లేదని ఎద్దేవా చేశారు. వెంటనే బకాయిలు విడుదల చేసి విద్యార్థులను అలాగే యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోయిని ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించని ప్రభుత్వ అధికారులు

**సూర్య కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**

కొత్తపల్లి కరీంనగర్ రూరల్ మండలాలలో సమయపాలన పాటించకుండా ప్రభుత్వ అధికారులు తమకు ఇష్టమైన సమయంలో విధులకు వస్తు సమయపాలన పాటించడం లేదని పలువురు ఆరోపించారు. సమయపాలన పాటించని అధికారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విధి నుండి తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలను సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ మీర్జా ఫానహత్ అలీ బేగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికి ఆదర్శప్రాయమైన రామాయణం మహాకావ్యాన్ని రచించిన మహానుభావుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని అన్నారు. భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ మానవ జీవితానికి ఆదర్శప్రాయుడు అయినా శ్రీరాముడి జీవిత చరిత్రను రామాయణం రూపంలో ఎంతో గొప్పగా రాసి ప్రజలకు అందించిన మహానుభావుడు ఆదికవి వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేసేలా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రామాయణం చూపిన మంచి మార్గంలో మానవ జీవనం సాధించాలని కోరుకుంటూ ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు బొల్గం నాగరాజు, పాతూరి రాజిరెడ్డి, గెంట్యాల శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకు మహాపాదయాత్ర

**- గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని భగత్ నగర్ జడ్పీ క్వార్టర్స్‌లో గల హర హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగిరి చాణక్యలచే ఇరుముడి కట్టుకొని గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి శబరిమలకు మహా పాదయాత్రగా కాలినడకన అయ్యప్ప స్వాముల బృందం బయలుదేరింది. ఈ సందర్భంగా గడప నాగరాజు గురుస్వామి మాట్లాడుతూ ఈ పాదయాత్ర కరీంనగర్ నుండి హైదరాబాద్, ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూల్, అనంతపూర్ మీదుగా కర్ణాటకలోని చిబ్బల్లాపూర్, దేవనల్లి, తమిళనాడులోని ఉర్సూర్, సేలం కేరళలోని కుమిలి, వెండి పెరియా, పులి మేడ నుండి అయ్యప్ప స్వామి సన్నిధానంకు చేరుకొని నవంబర్ 29వ తేదీన శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ యాత్రలో సుమారు 100 మంది అయ్యప్ప స్వామి భక్తులు వెళుతున్నారు. ఈ యాత్ర 1400 కిలోమీటర్లు రోజు ఉదయం 22 కిలోమీటర్లు సాయంత్రం 8 కిలోమీటర్లు మొత్తం రోజుకు 30 కిలోమీటర్ల చొప్పున 45 రోజులపాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందని గడప నాగరాజు గురుస్వామి తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై ప్రశ్నించినందుకే కేసులు

## - కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది
## - జడ్పీ తాజా మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్

**సూర్య,రాయికల్**

కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై ప్రశ్నించినందుకే బిఆర్ఎస్ కార్యకర్తలపై అనవసర కేసులు పెడుతున్నారని జగిత్యాల జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ పెట్టిన కేసు నుంచి విడుదల అయిన రాయికల్ మండల అల్లిపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు అనుమల్ల మహేష్ ను స్థానిక బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి,జగిత్యాల జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ పరామర్శించారు.బిఆర్ఎస్ నాయకుడు మహేష్ అక్రమ అరెస్టు పై కేటీఆర్ కి సమాచారం అందించగా,వెంటనే స్పందించిన కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా విడుదల అయేంత వరకు కృషి చేశారని ఈ సందర్భంగా ఆమె కేటీఆర్ కు కృతజ్ఞతలు



తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పై సామాన్యులకు మాట్లాడే హక్కు లేదా అని ఆమె ప్రశ్నించారు.కేసులు పెడితే సహించేది లేదని, బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆమె అన్నారు.కాంగ్రెస్ కక్షపూరిత వైఖరి ఎక్కువకాలం నిలబడదని,ఇలానే కక్షపూరితంగా వ్యవహరిస్తే ప్రజలే తిరగబడు తారని ఆమె అన్నారు. గ్రామాల్లో మార్పు మొదలైందని, ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలననే కావాలని కోరుకుంటున్నారని ఆమె అన్నారు.జగిత్యాల నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని,వారందరికీ పార్టీ అండగా ఉంటుందని,కలిసికట్టుగా ఇదే స్ఫూర్తితో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు పోరాడాలన్నారు. అనంతరం ఆమె మహేష్ ని, వారి కుటుంబ సభ్యులను అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని,బిఆర్ఎస్ పార్టీ పక్షాన తాము ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మహిళ అధ్యక్షురాలు స్పందన,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ రాజలింగం,గ్రామశాఖ అధ్యక్షుడు రత్నాకర్ రావు,రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బర్కం మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు,నాయకులు రోజా,పడాల సత్యం, నాగ భూషణం, తిరుపతి,శ్రీనివాస్, రాజం, జగదీష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్యాక్స్ చేర్మెన్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య తంగళ్ళపల్లి**



ఓబులాపూర్, గండి లచ్చపేట గ్రామాలలో సిరిసిల్ల ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూప తిరుపతిరెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారుల బారిన పడకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు దర పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జయంత్ కుమార్,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,ప్యాక్స్ డైరెక్టర్స్ కొమ్మెట పరిషయ్య,బండి దేవేందర్ యాదవ్,గడీల సురేష్,శనిగరం లక్ష్మి,ఏఎంసీ డైరెక్టర్స్ పొన్నాల పర్శరాములు,ఆరేపల్లి బాలు,దుబాల వెంకటేశం,అనుముల శైలజ,గుగ్గిల రాములు,ఆదెపు జగన్,నక్క నరసయ్య స్థానిక నాయకులు,రైతులు,హమాలీలు పాల్గొన్నారు.

## చందుర్తిలో కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో గురువారం కురిసిన వర్షానికి ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందారు మండల కేంద్రంలోని స్థానిక మోతుకురా పూట గోవిందారం రోడ్డు 20 కుల పోసిన ధాన్యము అప్పటికప్పుడు వచ్చిన వర్షంతో ధాన్యంపై ఎలాంటి కవర్లు లేకపోవడంతో తడవడంతో అదే వర్షంలో రైతులు నానా ఇబ్బందులు పడ్డారు ప్రభుత్వము వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించాలని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని చేతికందిన పంట వర్షంలో తడవడం వలన అనేక నష్టం వస్తుందని వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఈ సందర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## టీ.జ.టి హింది పోస్టుకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో 6 నుండి 10 వ,తరగతి వరకు హింది సబ్జెక్టును భోధించుటకు టిజిటి హింది పోస్టు వేకెన్సీ కలదని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. దీనికై హింది పండిట్ ట్రైనింగ్ తో పాటు టెట్ క్వాలిఫై అయిన వారు అర్హులని. ఆసక్తి గలవారు శనివారం లోపు పాఠశాలలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందించిన సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు

**సూర్య తంగళ్ళపల్లి**



చింతల్లపల్లె లో నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి యాభై వేల (50000/-) రూపాయల చెక్కును అందించిన సెస్ చైర్మెన్ చిక్కాల రామారావు.ఈ కార్యక్రమములో బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు చీమల ప్రశాంత్ యాదవ్,సామనపెల్లి శేఖర్,మామిడ్ల మహేష్ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో కన్నులపండుగగా అయ్యప్ప స్వామి అఖండ భజన కార్యక్రమం

**సూర్య ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో అయ్యప్ప స్వామి అఖండ భజన సంకీర్తనలు లోకకల్యాణార్థం కన్నులపండుగగా, అంగరంగ వైభవం గా గురువారం జరిగాయి. మహోత్తర కార్యక్రమానికి గురు స్వాములు ముఖ్య అతిథులుగా పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మరక్షనే ధ్యేయంగా ప్రపంచమంతా చాటుతూ, ఇల్లంతకుంటలో నీ ప్రాణమే నా గానంలో భాగంగా 44వ వేదిక గా అఖండ భజన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మాలధరణి సమయమే కాకుండా 365 రోజులు భక్తులు హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఆ అయ్యప్ప స్వామి సేవలో తరించాలని గురు స్వాములు హితబోధ చేశారు. కార్యక్రమంలో భాగంగా మండలంలోని అనంతారం గ్రామ చిన్నారుల రాధాకృష్ణ భజన భక్త బృందం కళాకారుల నాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. చిన్నారులకు పలువురు మండల ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల కేంద్రంలో అయ్యప్ప నామస్మరణతో భజన సంకీర్తనలతో మారుమోగింది. అనంతరం సాయంత్రం వేళ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అఖండ భజన కార్యక్రమంలో భజన బృందం భక్తులు, మహిళలు పాల్గొని అయ్యప్ప కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమం లో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే, ప్రముఖ గురు స్వాములు కేశవ గురు స్వామి,హరినారాయణ గురు స్వామి, సతీష్ గురు స్వామి, ఏడుకొండలు రెడ్డి స్వామి,అయ్యప్ప భక్తులు ఈదుల రవీందర్ రెడ్డి, ఎర్రోజు గోపాల్ చారి, రఘు స్వామి,బొల్లం వెంకటేశం, చక్రధర్ రెడ్డి,వొళ్ళాల పర్శరాము, నాగసముద్రాల బాలకృష్ణ లతో పాటు మండల పుర ప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**-బోయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ**

**సూర్య గంభీరావుపేట**



మండలకేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలు బోయ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆది కవి వాల్మీకి చిత్రపటానికి పూలమా లలు వేసి కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మండ్ల బాలయ్య ఉపాధ్యక్షుడు మండ్ల మనోజ్ కుమార్ క్యాషియర్ పెరిక పెంటయ్య రవి భాను స్వామి కరుణాకర్ లక్ష్మణ్ కిష్టయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చండీ హెూమం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఎర్రగడ్డ తండా గ్రామం శ్రీ మైసమ్మ టెంపుల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గురువారం చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి.జ్యోతి బాయ్, పంతులునాయక్, సంగు నాయక్ రాజు నాయక్, భీంజినాయక్,శ్రీనివాస్ నాయక్,జలపతి నాయక్,శివ రాజేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల గొంతుకనవుతా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిరుద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను లేవనెత్తి పట్టభద్రుల గొంతుకనవుతానని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లి మండలం చింతకుంట సాంఘిక సంక్షేమ, ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల అండగా ఉంటానని పెద్దల సభలో చట్టాల రూపకల్పనలో ముందుంటానని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రథమ కర్తవ్యం కృషి చేస్తానని అన్నారు.

## యువత సామాజిక సేవలో ముందుండాలి

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**

**సూర్య కొత్తపల్లి**



బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందు ఉండాలని స్వామి వివేకానంద, సుభాష్ చంద్ర బోస్ స్ఫూర్తితో ముందుకు కు వెళ్ళాలని పేర్కొన్నారు.

## వీసా పేరుట మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం కోరేం కు చెందిన ముదాం వెంకటేష్ విదేశాల ఉద్యోగాల ప్రయత్నాలు ఉండగా, జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం కి చెందిన కళ్యాణ్ రమేష్, దండుగుల కళ్యాణ్, కులం వడ్డెర చెందిన వ్యక్తి ముదం వెంకటేష్ ను వర్క్ వీసాపై గల్ఫ్ దేశానికి పంపిస్తానని రూ. 75000/- తీసుకొని అతని మోసం చేసి టూరిస్ట్ వీసాపై వెంకటేష్ నీ గల్ఫ్ కి పంపించడం జరిగింది వెంకటేష్ గల్ఫ్ కి వెళ్ళినాక అతను వచ్చింది వర్క్ మీద కాదు టూరిస్ట్ వీసా పై అని తెలుసుకొని తను మోసపోయానని ఇండియాకు తిరిగి వచ్చి ఈ వ్యక్తిపై బోయినపల్లి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా, కేసు నమోదు చేసుకొని, తప్పించుకు తిరుగుతున్న కళ్యాణ్ రమేష్ దండుగుల కళ్యాణ్ నీ బుధవారం రోజు అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగింది. ఇతను ఇలాగే మరికొంతమంది దగ్గర డబ్బులు తీసుకున్నాడని తెలియ వచ్చింది ఎవరైనా అతని బాధితులు ఉంటే బోయినపల్లి పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చు అని వేములవాడ రూరల్ సీఐ ఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై పృధ్వీధర్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లను దళితులకే కేటాయించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని శాంతి నగర్ బైపాస్ లో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దళితులకే కేటాయించాలని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు.సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ నగర్ కు చెందిన ప్రజలు నర్సింగ్ కళాశాల చౌరస్తా వద్ద బైపాస్ రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తమకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు మాట్లాడుతూ 1977 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇండ్లు కట్టించి ఇచ్చిందని,గత బిఆర్ ఎస్ ప్రభుత్వం అట్టి ఇండ్లను కూల్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తామని అట్టి ఇండ్లను 202 మంది పాతవారికే ఇస్తామని అప్పటి మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చాడని ఆ మేరకు ఇళ్ల నిర్మాణానికి తాము ఎలాంటి అక్షేపణ తెలుపలేదన్నారు. ఇప్పుడు మున్సిపల్ అధికారులు,పాలకవర్గ సభ్యులు అట్టి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని వర్గాల వారికి కేటాయిస్తామని అనడం సరికాదని అన్నారు. తమకు కేటాయిస్తామన్న 202 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను దళితులకే కేటాయించాలని వారి డిమాండ్ చేశారు.లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు.

## తెలంగాణా మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా చల్ల కృష్ణ నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణా రాష్ట్ర మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కరీంనగర్ జిల్లాకి చెందిన చల్ల కృష్ణ నియామకం అయినారు. హైదరాబాద్ లో జరిగిన మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులుగా భైర శంకర్ ని ఎన్నుకున్నారు. అలాగే మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా చల్ల కృష్ణని నియమించారు. చల్ల కృష్ణ జిల్లాలోని చొప్పదండి పట్టణంలో గత పది సంవత్సరాలనుండి మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు.ఈయన నియామకం పట్ల జిల్లాకి చెందిన పలువురు మీసేవ నిర్వాహకులు, ఆయన శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగిస్తున్న వ్యవసాయ శాఖ

**- అల్ప జీవులపై అధికారుల ఆధిపత్యధోరణి తగదు**

**- అరకొర జీతం తో అష్ట కష్టాలు పడుతున్న కాంట్రాక్ట్ ఏఈఓలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు ఏఈఓ లకు మధ్యన చిలికి చిలికి పెద్ద గాలి వాన లా ముదురుతుంది. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలలో డిజిటల్ అగ్రి మిషన్ లో భాగంగా ఆయా రాష్ట్రాలలో సాగులో ఉన్న భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ప్రతి ఒక గుంట భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఫోటోలు తీయడం ద్వారా ఆయా పంటల వివరాలను డిజిటలైజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించి తదనుగుణంగా ఈ సర్వే చేపట్టుటలో పాటించాల్సిన విధివిధానాలను, మార్గదర్శకాలను రూపొందించి ఈ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అంతే కాకుండా దేశవ్యాప్తంగా 2.5 లక్షల మంది నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ పెంపొందించి వారికి తాత్కాలిక ఉపాధి కల్పన చూపించాలనే సదుద్దేశంతో ప్రతి 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున లోకల్ యూత్, కృషి సఖిల పేర్లతో తాత్కాలిక ప్రాతిపదికన నిరుద్యోగ యువత ను అపాయింట్ చేసి వారి ద్వారా క్షేత్రస్థాయిలో ప్రతి గుంట భూమిని 100% అక్యురసి తో సర్వే చేపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ డిజిటల్ పంట సర్వే మార్గదర్శకాలకు రూపొందించింది. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ తదితర 11 రాష్ట్రాలన్నీ కూడా క్షేత్రస్థాయిలో ప్రతి 1,000 ఎకరాలకు ఒక నిరుద్యోగ యువతను తాత్కాలిక ప్రాతిపదిక నియమించుకొని వారితో క్షేత్రస్థాయిలో పంటల సర్వేను పకడ్బందీగా చేపిస్తున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వం యొక్క మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సాగులో ఉన్న ఒక కోటి 50 లక్షల ఎకరాల సాగు భూములను సర్వే చేపించడానికి సుమారుగా 15,000 మంది సిబ్బంది అవసరం అవుతారు. కానీ రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ శాఖలో అందుబాటులో ఉన్న కేవలం 2,600 మంది ఏఈఓ లతోనే సుమారుగా 15,000 మంది చేయాల్సిన పనిని చేపించాలనే ప్రయత్నాలు చేయడం వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్యన తీవ్రమైన అఘాతాన్ని సృష్టిస్తుంది. 8 నుండి 10 మంది చేయాల్సిన పనిని కేవలం ఒక్క ఏఈఓ తోనే చేయించాలని చూడటం వల్ల ఏఈఓ ల పై తీవ్రమైన శారీరక, మానసిక ఇబ్బందులను కలిగిస్తుందని ఏఈవోలు వాపోతున్నారు. రాష్ట్రంలో 2,606 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా ప్రస్తుతం 2,300 మంది మాత్రమే రెగ్యులర్ ఏఈవోలు ఉన్నారు, మిగతా 300 పైచిలుకు స్థానాలలో ఖాళీలు ఉండగా ఈ స్థానాల్లో నెలకు కేవలం 15,000 రూపాయల గౌరవభృతితో అవుట్సోర్సింగ్ విధానంలో కాంట్రాక్ట్ ఏఈఓ లను నియమించుకొని వారితో రెగ్యులర్ ఏఈఓ లు చేయాల్సిన అన్ని పనులను వ్యవసాయ శాఖ చేపించుకుంటుంది. డిజిటల్ పంట సర్వే చేపట్టుటలో ఎదురయ్యే శారీరక శ్రమ, ప్రాణ నష్టం, ఆర్థిక నష్టాలను తెలియజేస్తూనే అరకొర సిబ్బందితో ఒక కోటి 50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగుచే పంటల వివరాలను హడావిడిగా సర్వే చేపించడం వల్ల వచ్చే డేటా కూడా పూర్తిగా తప్పులతడకగా ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మారుమూల పంట క్షేత్రాలలో, కొండలు, గుట్టలలో, అడవి భూములలో పంట సర్వే కి ఒంటరిగా వెళ్లిన సందర్భాలలో ఏఈఓలు అనుకోని ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలలో రెగ్యులర్ ఏఈఓ ల కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా అండదండలు ఉంటాయి, వ్యక్తిగత ప్రమాద భీమా నగదు ఇవ్వడంతో పాటు వీరి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే అవకాశాలు ఉంటాయి. కానీ కాంట్రాక్టు విధానంలో నియమితులయ్యే కాంట్రాక్ట్ ఏఈఓ లకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు కూడా లభించవు. రెగ్యులర్ ఏఈవోలు చేయలేని పనిని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు బలవంతంగా కాంట్రాక్ట్ ఏఈఓ లతో చేయించే ప్రయత్నాలు మానుకోవాలని గురువారం రోజున రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓ లు జిల్లా కేంద్రంలో జిల్లా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు



అందజేశారు. వ్యవసాయ వృత్తి విద్య కోర్సులు చదువుకొని, నిరుద్యోగం కారణంగా, ఆర్థిక నష్టాల నుండి బయటపడాలనే ఉద్దేశంతో అతి తక్కువ జీవితంతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఈఓ లపై ఉన్నతాధికారుల వేధింపు చర్యలను వెంటనే నిలిపివేయాల్సిందిగా ఏఈఓ లు అల్టిమేట్ జారీ చేశారు. తక్షణమే డిజిటల్ పంట సర్వే మొదలు చేయకపోతే నిర్దాక్షిణ్యంగా వీరిని ఉద్యోగం నుండి తొలగిస్తామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తుంది. కాంట్రాక్ట్ ఏఈఓ లకు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రెగ్యులర్ ఏఈఓ లు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు. వీరిపై కక్షపూరిత చర్యలు మానుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని రెగ్యులర్ ఏఈఓ లు పేర్కొంటున్నారు. నేను గత 8 నెలలుగా వ్యవసాయ శాఖలో తాత్కాలిక ప్రాతిపదికన ఏఈఓ గా పనిచేస్తున్నాను. గత నాలుగు నెలలుగా మాకు శాలరీ రావడం లేదు. ఆర్థిక కష్టాల నుండి బయటపడాలనే ఉద్దేశంతో ఈ జాబ్ లో జాయిన్ అయ్యాను. రెగ్యులర్ ఏఈఓ లకు ఉన్నట్టుగా మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, వ్యక్తిగత జీవిత బీమా సదుపాయాలు లేకున్నా ప్రాణాలకు తెగించి కొండలు, గుట్టలు, అటవీ భూములలో ఒంటరిగా తిరుగుతూ పంట సర్వే చేయాలని ప్రభుత్వం మా పై ఒత్తిడి తీసుకురావడం బాధాకరంగా ఉంది. మానవతా దృక్పథంతో ఈ డిజిటల్ పంట సర్వే నుండి కాంట్రాక్ట్ ఏఈఓ లను మినహాయించాలి.

**-కాంట్రాక్ట్ ఏఈఓ**

---

కేంద్ర ప్రభుత్వం డిజిటల్ పంట సర్వే కొరకు కావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలకు విడుదల చేసి క్షేత్రస్థాయిలో ప్రతి 1000 ఎకరాలకు ఒకరి చొప్పున రాష్ట్రంలో కావాల్సినంత మంది తాత్కాలిక సర్వేయర్ లను నియమించుకొని 100% కచ్చితత్వంతో పంటల సర్వే చేపించమని రాష్ట్రాలకు సూచించింది. మన రాష్ట్రంలో కేవలం 2,600 మంది ఏఈఓ లతోనే ఈ సర్వే చేపించాలనుకోవడం అసాధ్యం. డిజిటల్ పంట సర్వే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఈఓ లపై ఒత్తిడి చేయడాన్ని ఆపాలి. తక్షణమే వారికి బకాయి ఉన్న శాలరీ మొత్తాలను విడుదల చేయాలి.

**- రెగ్యులర్ ఏఈఓ**

---

## ఏఈఓల సమస్యల పరిష్కారానికి కృషి

**- టీఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి**

టీఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏఈఓల సమస్యలు నిజమేనని రాష్ట్రంలో దాదాపుగా 300 మంది అవుట్సోర్సింగ్ ఏఈవోలు యాప్ ఇన్స్టాల్ చేసుకోని డిసిఎస్ చెయ్యని వారిని యొక్క విధుల నుండి తీసివేయడం జరుగుతుంది అని తీవ్రమైన ఒత్తిడి కలుగజేస్తున్నారు వారు కూడా భయభ్రాంతులకు లోనై కుటుంబం రోడ్డు మీద పరిస్థితి ఏర్పడింది అని వాపోతున్నారు, రెగ్యులర్ ఏవోలు డిసిఎస్ చేయలేదని గత 15 రోజులుగా అన్ని పనులు చేస్తున్నప్పటికీ క్యాజువల్ లీవ్గా పరిగణిస్తున్నారు వ్యవసాయ శాఖలోని ఉన్నత అధికారులు మంత్రులను గాని ఇతర పెద్ద అధికారులను గాని తప్పుదోవ పట్టిస్తూ ఏఈఓ లు సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ వీళ్లే చేయాలి అనే కక్ష సాధింపు ధరణితో కేంద్ర ప్రభుత్వం యొక్క డిజిటల్ అగ్రికల్చర్ స్కీం యొక్క ముఖ్య ఉద్దేశంలో భాగమైన గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశాన్ని పక్కనపెట్టి కేవలం ఏఈవోలు చేయాలని తీవ్రమైన ఒత్తిడిని, మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నారు ఇలాంటి ఒత్తిడి చేసే వ్యవసాయ ఉన్నత అధికారుల గురించి మంత్రులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర నాయకత్వం టీఎన్జిఓ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ గారి ద్వారా వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారి విషర ధోరణి ప్రభావం గురుంచి తెలియజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్జిఓ కార్యదర్శి సంగం లక్ష్మణరావు, ఏఈఓ జేఏసీ అధ్యక్షులు చందా రాకేష్ పటేల్, కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్,కో కన్వీనర్ స్వర్ణలత మరియు జిల్లా అన్ని క్లస్టర్లకు సంబంధించిన ఏఈవోలు పాల్గొన్నారు.

## కాలువను తలపిస్తున్న కరీంనగర్ పట్టణ వీధులు



**రాంనగర్ ప్రాంతంలో గురువారం కురిసిన వర్షానికి నాలాలు నిండి రోడ్ల పైకి వర్షం నీరు రావడంతో రోడ్లు కాలువను తలపిస్తున్నాయి.వర్షం నీరు వెళ్ళడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నీళ్లు రోడ్లపై నిలుస్తున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు.**

**- రంజిత్ ...సూర్య ఫోటో గ్రాఫర్**




## ఏటీఎం దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిని ఐదు గంటల్లో పట్టుకున్న సిరిసిల్ల టౌన్ పోలీసులు

**- సీసీ కెమెరాల ఆధారంగా ఏటీఎం దొంగ పట్టివేత**

**- వివరాలు వెల్లడించిన సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ**



**సూర్య సిరిసిల్ల టౌన్**

గురువారం రోజున తెల్లవారుజామున 1.00 గంటల సమయంలో సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్లోని ఎస్బిఐ ఏటీఎంలో గుర్తుతెలియని వ్యక్తి సుత్తితో ఏటీఎంను పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నించినప్పటికీ ఏటీఎం నుండి డబ్బులు దొంగతనం చేయలేక ఏటీఎం రూములో గల సీసీ కెమెరాల సీలింగును సుత్తితో పగలగొట్టి నాడు.అట్టి దొంగని సిరిసిల్ల టౌన్ పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో ఐదు గంటల వ్యవధిలోనే పట్టుకొని రిమాండ్ తరలించినట్లు సీఐ కృష్ణ తెలిపారు.కరీంనగర్ జిల్లా కొత్తపల్లి గ్రామం,మండలం చెందిన ఆకుబత్తిని శ్రీకాంత్ ప్రస్తుతం ధోబి గల్లి సిరిసిల్ల లో నివాసం ఉంటున్న అతను ఈ దొంగతనానికి పాల్పడినాడని పోలీసులు తెలిపారు.సిరిసిల్ల పట్టణ ప్రజలకు తెలియజేస్తూ నేరాల నియాత్రణలో,నిందుతులకు శిక్షలు పడటంలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని ప్రజలు,వ్యాపారస్తులు స్వచందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ కోరారు.

## పత్తి రైతులకు మద్దతు ధర ఇవ్వాలి

**సూర్య కొత్తపల్లి**

పత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 7500 ప్రభుత్వం కొనుగోలు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన సిసిఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పత్తి రైతులకు న్యాయం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.